

16లో

జాతి మరువలేని మహోన్నత నేత రత్నాకర్ రావు



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 5, అక్టోబర్ 2026 16 పేజీలు



నేరెళ్ల బాధితులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల

దగా..!

ఆనాటి ప్రభుత్వంలోని కొందరు సాగించిన దాష్టీకాల ఆధారాలు మాయం చేశారు

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బీఆర్ఎస్ దగా చేస్తున్నాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక మాఫియాను అడ్డుకొని ప్రశ్నించి నందుకు నేరెళ్ల బాధితులపై జరిపిన దాష్టీకాల ఆధారాలను మాయం చేశారని ధ్వజమెత్తారు. ఆ ఆధారాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మాయం చేశారా? లేక కాంగ్రెస్ వచ్చాక మాయం అయ్యాయా చెప్పాలని నిలదీశారు. ఈమేరకు ఆదివారం మీడియాకు వీడియో సందేశం రిలీజ్ చేశారు. నేరెళ్ల బాధితుల దు:ఖాన్ని వాడుకొని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు వారిని మోసం చేస్తున్నాడని అన్నారు.

స్టేటస్‌ల మోజులో..

అనుబంధాలకు దూరం!

స్మార్ట్ ఫోన్‌తో లాభాలు ఎంతో... నష్టాలు అంత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలంలో రోజురోజుకూ తగ్గుతున్న మానవ సంబంధాలు సెల్‌ఫోన్ చేతిలోఉంటే చాలు.. పక్కనే ఉన్న మనిషిని పట్టించుకునే తీరిక లేకుండా పోతోంది.ఒకప్పుడు ఇంటి ముందుకు వచ్చిన బంధువును ఆప్యాయంగా పలకరించిన మనుషులు..నేడు వాట్సాప్‌లో స్టేటస్ చూసి స్పందించడానికే పరిమితమవుతున్నారు .



2లో

చలి వస్తోంది.. కాలుష్యం కమ్ముతోంది!

2లో



ఏక్యూఐ ఇప్పటికే 124 గనులు..

పరిశ్రమలతో అదనపు భారం

చలికాలంలో మరింత అప్రమత్తత అవసరం

గోదావరిఖని, ప్రభాతవార్త: చలికాలం సమీపిస్తోంది. తెల్లవారుజామున చలి తీవ్రత పెరిగే కొద్దీ రామగుండం–గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గాలి నాణ్యతపై మరింత అప్రమత్తత అవసరమవుతోంది. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల్లో రామగుండం గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 124గా నమోదైంది.ేపలవ్ం స్థాయిలో ఉన్న గాలి నాణ్యతకు చలికాలంలో వాతావరణ పరిస్థితులు తోడైతే పొగ, ధూళి కణాల వ్యాప్తి, గాలిలో వాటి నిలకడపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పీఎం 2.5 స్థాయి 45గా నమోదవడం కూడా పర్యవేక్షణ ప్రాధాన్యాన్ని పెంచుతోంది.

చలి వస్తోంది.. కాలుష్యం కమ్ముతోంది!

ఏక్యూఐ ఇప్పటికే 124 గనులు..

పరిశ్రమలతో అదనపు భారం

చలికాలంలో మరింత అప్రమత్తత అవసరం

గోదావరిఖని, ప్రభాతవార్త: చలికాలం సమీపిస్తోంది. తెల్లవారుజామున చలి తీవ్రత పెరిగే కొద్దీ రామగుండం-గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గాలి నాణ్యతపై మరింత అప్రమత్తత అవసరమవుతోంది. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల్లో రామగుండం గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 124గా నమోదైంది. పేలవ స్థాయిలో ఉన్న గాలి నాణ్యతకు చలికాలంలో వాతావరణ పరిస్థితులు తోడైతే పొగ, ధూళి కణాల వ్యాప్తి, గాలిలో వాటి నిలకడపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పీఎం 2.5 స్థాయి 45గా నమోదవడం కూడా పర్యవేక్షణ ప్రాధాన్యాన్ని పెంచుతోంది.రామగుండం సాధారణ పట్టణం కాదు. ఒకవైపు సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనులు.. మరోవైపు ఎన్‌టీపీసీ, ఎఫ్‌సీఐ వంటి భారీ పారిశ్రామిక సంస్థలు.. గోదావరిఖని, రామగుండం మీదుగా బొగ్గు రవాణా.. పట్టణంలో పెరుగుతున్న వాహనాల రద్దీ. గాలిలోకి ధూళి, ఉద్గారాలు చేరే అవకాశాలు ఉన్న ప్రాంతంలో చలికాలంలో గాలి నాణ్యతను మరింత దగ్గరగా గమనించాల్సిన అవసరం ఉంది.

తెల్లవారుజామునే ఎక్కువ ప్రభావం

చలికాలంలో తెల్లవారుజామున ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. గాలి కదలిక తక్కువగా ఉన్న సమయాల్లో స్థానికంగా వెలువడే పొగ, ధూళి కణాలు త్వరగా చెదరిపోకుండా ఉండే పరిస్థితులు ఏర్పడవచ్చు. అందువల్ల గోదావరిఖని, రామగుండం పట్టణాలతో పాటు పారిశ్రామిక ప్రాంతాలు, బొగ్గు రవాణా మార్గాల వద్ద ఉదయం వేళ గాలి నాణ్యతను పర్యవేక్షించడం ఉపయోగకరం.ఓపెన్‌కాస్ట్ గనుల్లో తవ్వకాలు, పేలుళ్లు, మట్టి తొలగింపు, బొగ్గు నిల్వలు, భారీ యంత్రాల రాకపోకల సమయంలో ధూళి ఉత్పత్తి అవుతుంది. గనుల నుంచి బొగ్గును తరలించే వాహనాల రాకపోకలతో రహదారులపై పేరుకున్న ధూళి గాల్లోకి చేరే అవకాశం ఉంటుంది. చలికాలంలో ఇలాంటి పరిస్థితులపై ప్రత్యేక దృష్టి అవసరం.

పరిశ్రమల ఉద్గారాలపై నిఘా

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఇతర పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాల పర్యవేక్షణకు ప్రాధాన్యం ఉంది. కాలుష్య నియంత్రణ పరికరాల పనితీరు, నిర్దేశిత ఉద్గార ప్రమాణాల



అమలు, బూడిద నిర్వహణ, గాలి నాణ్యత గణాంకాలను క్రమం తప్పకుండా పరిశీలించాల్సి ఉంటుంది.చలికాలం ప్రారంభానికి ముందే పరిశ్రమలు, గనుల వద్ద ధూళి నియంత్రణ చర్యలను సమీక్షించడం, అవసరమైన చోట నీటి పిచికారీ పెంచడం, బొగ్గు రవాణా వాహనాలకు కవర్లు ఉండేలా చూడడం వంటి చర్యలు ఉపయోగపడతాయి.

పీఎం 2.5పై అప్రమత్తత

రామగుండంలో పీఎం 2.5 స్థాయి 45గా నమోదైంది. 2.5 మైక్రాన్లు లేదా అంతకంటే తక్కువ పరిమాణం కలిగిన ఈ సూక్ష్మ కణాలు శ్వాస ద్వారా ఊపిరితిత్తుల్లోకి చేరగలవు. చలికాలంలో గాలి నాణ్యత మార్పులను పరిశీలించేటప్పుడు ఈ కణాల స్థాయిని ప్రత్యేకంగా గమనించాల్సి ఉంటుంది. ప్రత్యేకంగా గనుల ప్రాంతాలు, బొగ్గు రవాణా మార్గాలు, పారిశ్రామిక ప్రాంతాలు, జనావాసాలు, పాఠశాలలు, ఆసుపత్రుల పరిసరాల్లో గాలి నాణ్యతను ప్రాంతాల వారీగా పరిశీలిస్తే పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ప్రాణాంతక కాలం కాకుండా ముందస్తు జాగ్రత్త

చలికాలాన్ని ముందుగానే అప్రమత్తత కాలంగా పరిగణించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఏక్యూఐ గణాంకాలు, పీఎం 2.5 స్థాయి ఆధారంగా కాలుష్య మూలాలను గుర్తించి నియంత్రణ చర్యలను ముందుగానే బలోపేతం చేయడం ముఖ్యం.పీసీబీ, సింగరేణి, విద్యుత్ సంస్థలు, స్థానిక సంస్థలు సమన్వయంతో గనుల వద్ద ధూళి నియంత్రణ, బొగ్గు రవాణా మార్గాల నిర్వహణ, పరిశ్రమల ఉద్గారాల పర్యవేక్షణ, పట్టణంలో వాహన కాలుష్య నియంత్రణపై దృష్టి పెట్టాలి.చలికాలం వచ్చాక గాలి నాణ్యత పడిపోయిందా అని ఎదురుచూడటం కంటే.. ముందుగానే గణాంకాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టడమే సమర్థవంతమైన మార్గం. రామగుండం ప్రజలకు చలి మాత్రమే కాదు.. చలితో పాటు గాలి నాణ్యతపై కూడా అప్రమత్తత అవసరమనే సంకేతాలను ప్రస్తుత గణాంకాలు ఇస్తున్నాయి.



నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దగా చేస్తున్నాయి

ఆనాటి ప్రభుత్వంలోని కొందరు సాగించిన దాష్టీకాల ఆధారాలు మాయం చేశారు

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బీఆర్ఎస్ దగా చేస్తున్నాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక మాఫియాను అడ్డుకొని ప్రశ్నించినందుకు నేరెళ్ల బాధితులపై జరిపిన దాష్టీకాల ఆధారాలను మాయం చేశారని ధ్వజమెత్తారు. ఆ ఆధారాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మాయం చేశారా? లేక కాంగ్రెస్ వచ్చాక మాయం అయ్యాయా చెప్పాలని నిలదీశారు. ఈమేరకు ఆదివారం మీడియాకు వీడియో సందేశం రిలీజ్ చేశారు. నేరెళ్ల బాధితుల దుఃఖాన్ని వాడుకొని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు వారిని మోసం చేస్తున్నాడని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా ఆనాటి రిపోర్టులను ఇప్పటి వరకు వెలుగులోకి రాలేదని.. ఇప్పుడు అసలు వారు బాధితులని చెప్పటానికి ఆధారాలే లేవంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. నేరెళ్ల బాధితుల విషయంలో ఆయన వ్యవహరిస్తున్న తీరుకు తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. సీఎం సిరిసిల్ల పర్యటనలో నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తారని భావిస్తే.. బాధితులకు రూ.5 లక్షలు, రూ.10 లక్షల చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం, మూడు ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చినప్పుడే వారికి న్యాయం జరగుతుందని..ముఖ్యమంత్రి ఊకదంపుడు ఉపన్యాసాలిస్తే జరగదని అన్నారు.

ఆధారాలు ఏమైనట్లు?

నేరెళ్ల ఘటనకు సంబంధించిన కీలకమైన ఆధారాలున్న రిపోర్టులు మాయమైనట్లు బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కవిత చెప్పారు. అసలు ఆ రిపోర్టులు ఏమయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పటి జైలర్ రాసిన నివేదికలు, డీఐజీ రవివర్మ బాధితులతో మాట్లాడిన అంశాలతో సిద్ధం చేసిన రిపోర్టులు ఎటు పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీల్లో నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తామన్న హామీ ఒకటని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా ఆ ఫైళ్లను కూడా చూడలేదని.. ముఖ్యమంత్రి సిరిసిల్లకు సభకు ముందు హడావుడిగా కేసు ఫైళ్లను చూసి న్యాయం చేయలేమని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఘటనకు సంబంధించిన ఆధారాలు ఎవరి హయాంలో మాయమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఆధారాలు మాయం చేశారా లేక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యా చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆధారాలు ధ్వంసమై ఉంటే బాధ్యులైన అధికారులు, నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ ఇలాగే ఆధారాలు మాయం చేశారని చెప్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కలిసి నేరెళ్ల బాధితులను దగా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి ఆధారాలను మాయం చేసి బాధితులకు అన్యాయం చేసేలా కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు. నేరెళ్ల ఘటనకు సంబంధించి నేషనల్ ఎస్సీ కమిషన్ ప్రజాకోర్టు, పబ్లిక్ హియరింగ్ నిర్వహించినా ఇప్పటికీ నివేదిక ఇవ్వలేదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచి ఆ రిపోర్ట్ ఇవ్వాలని ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. తాము ఎన్నిసార్లు ఎస్సీ కమిషన్ అపాయింట్ మెంట్ అడిగిన సరే ఇవ్వడం లేదని.. దీని వెనుక ఏ శక్తి ఉందో అర్థం కావడం లేదన్నారు. బాధితులకు న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. 2017 జులైలో నేరెళ్లలో జరిగిన దాష్టీకం సిగ్గుతో తలదించుకునే ఘటన అని.. ఆ ఘటనను తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపోదని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు దళితులను టార్గెట్ చేసి కేసులు హింసిస్తే వారికి ఇప్పటికీ న్యాయం జరగకపోవడం దుర్మార్గమన్నారు.నేరెళ్ల సంఘటనలో బాధితులపైనే అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బందులు పెడుతున్నారని కవిత మండిపడ్డారు. నిందితులను కాపాడే విధంగా ఆధారాలు మాయం చేసి.. బాధితులను మాత్రం ఇబ్బంది పెట్టడం అన్యాయమన్నారు. వారిపై పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా కోర్టుల చుట్టూ తిరిగే ఓపిక వారికి లేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా నిందితులను కాపాడే చర్యలు మానుకొని బాధితులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

స్టేటస్‌ల మోజులో..

అనుబంధాలకు దూరం!

స్మార్ట్ ఫోన్‌తో లాభాలు ఎంతో... నష్టాలు అంత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలంలో రోజురోజుకూ తగ్గుతున్న మానవ సంబంధాలు సెల్‌ఫోన్ చేతిలోఉంటే చాలు.. పక్కనే ఉన్న మనిషిని పట్టించుకునే తీరిక లేకుండా పోతోంది.ఒకప్పుడు ఇంటి ముందుకు వచ్చిన బంధువును ఆప్యాయంగా పలకరించిన మనుషులు..నేడు వాట్సాప్‌లో స్టేటస్ చూసి స్పందించడానికే పరిమితమవుతున్నారు .సాంకేతికత పెరిగే కొద్దీ మానవ సంబంధాలు మాత్రం తగ్గిపోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇల్లంతకుంట మండలంలోనూ మానవ సంబంధాల్లో క్రమంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి.గతంలో బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగు వారు తరచూ కలుసుకుంటూ తమ కష్టసుఖాలను పంచుకునేవారు. ఏ కుటుంబంలోనైనా శుభకార్యం జరిగినా,ఆపద వచ్చినా గ్రామంలోని వారు ఒకరికి ఒకరు అండగా నిలిచేవారు.ప్రస్తుతం ఆ పరిస్థితులు క్రమంగా కనుమరుగవుతున్నాయి.

ఫోన్ స్టేటస్‌లకే పరిమితమైన పలకరింపులు..

ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు చాలామంది సెల్‌ఫోన్‌తోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు.కుటుంబ సభ్యులు ఒకే ఇంట్లో ఉన్నా ఒక్కొక్కరు ఒక్కో ఫోన్‌లో నిమగ్నమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.బంధువుల యోగక్షేమాలు తెలుసుకునేందుకు నేరుగా వెళ్లడం తగ్గిపోయి.. ఫోన్‌లో మెసేజ్ పంపడం,స్టేటస్ పెట్టడం సాధారణంగా మారింది.

ఆపదలో అండగా నిలిచే ఆత్మీయత కరవు..

గతంలో గ్రామాల్లో ఎవరికైనా అనారోగ్యం వచ్చినా,కుటుంబంలో విషాదం చోటుచేసుకున్నా విషయం తెలిసిన వెంటనే బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారు అక్కడికి చేరుకునేవారు.ప్రస్తుతం సమాచారం తెలిసినా చాలామంది ఫోన్ చేసి పరామర్శించడంతోనే తమ బాధ్యత పూర్తయినట్లు భావిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పండుగలు,పెళ్లిళ్లు, శుభకార్యాలు కూడా గతంలో కుటుంబ సభ్యులు,బంధువులు,స్నేహితుల కలయికకు వేదికలుగా ఉండేవి.ఇప్పుడు కార్యక్రమానికి హాజరైనా చాలామంది ఫొటోలు,వీడియోలు తీసుకోవడం,వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టడానికే ప్రాధాన్యం ఇస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

సాంకేతికత ఉండాలి.. అనుబంధాలు కూడా ఉండాలి..

సెల్‌ఫోన్,సామాజిక మాధ్యమాలు నేటి జీవితంలో అవసరమే అయినప్పటికీ వాటికి బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు.రోజులో కొంత సమయాన్ని కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు,బంధువులను కలిసేందుకు కేటాయించాలి.ఇరుగుపొరుగు వారితో స్నేహపూర్వకంగా మెలగాలి.సాంకేతికత మనుషులను దగ్గర చేయాల్సింది పోయి..మన మధ్య దూరాన్ని పెంచకూడదని,ఫోన్‌లోని స్టేటస్‌ల కంటే మనిషి పక్కన నిలబడి పలకరించే ఆత్మీయతే గొప్పదని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.మానవ సంబంధాలను కాపాడుకుంటేనే సమాజంలో పరస్పర సహకారం,ఆప్యాయత,అనుబంధాలు కొనసాగుతాయని చెబుతున్నారు.

ఆటో డ్రైవర్లకు ౧౦౦౦ రూపాయల పింఛన్ అందజేయాలని

సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఆటో రిక్షా డ్రైవర్లకు ఎన్నికల హామీ ప్రకారం వెంటనే నెలకు 1,000 రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని ఆదివారం మాజీ మంత్రి,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి బహిరంగ విజ్ఞప్తి లేఖ రాశారు.రాష్ట్రంలో దాదాపు 20 లక్షలకు పైగా నిరుద్యోగ యువత ఆటో రిక్షాలు నడుపుకుంటూ ఉపాధి పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు.2023 ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం నెలకు 1,000 రూపాయల చొప్పున పెన్షన్ ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క ఆటో డ్రైవర్‌కూ ఈ సౌకర్యం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు ఆటోల వాహన తనిఖీ అర్హత పత్రాల రుసుము గతంలో 1,000 ఉండగా,ఇప్పుడు దానిని 2,000 రూపాయల వరకు పెంచారని విమర్శించారు.అంతేకాకుండా వాహన బీమా,ఇంధన ధరల భారం విపరీతంగా పెరగడం,ప్రయాణికుల రద్దీ తగ్గడంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని, ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి కార్యక్రమాల పేరుతో కాలయాపన చేయడం సరికాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉన్న బకాయిల కింద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌కు 33,000 రూపాయల బకాయిలు చెల్లించాలని,ప్రతి నెలా 1,000 రూపాయల పెన్షన్‌ను క్రమం తప్పకుండా అందజేయాలని డిమాండ్ చేశారు.

సేవా సంకల్ప్ అభియాన్‌లో
భాగంగా సేవా జ్యోతి యాత్ర

నేడు పెద్దపల్లిలో భారీ బైక్ ర్యాలీ
2 వేల బైక్‌లతో కదిలేలా భారీ ఏర్పాట్లు..
విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త: సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెద్దపల్లి గడ్డపై కాషాయ శ్రేణులు నేడు ‘సేవా జ్యోతి యాత్ర’ చేపట్టనున్నారు. పెద్దపల్లిలో నిర్వహించనున్న ‘సేవా జ్యోతి యాత్ర’ భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 2 వేల బైక్‌లతో తలపెట్టిన ఈ భారీ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో కదలిరావాలని కోరారు.కలెక్టరేట్ నుంచి జెండా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ రూట్ మ్యాప్... రేపు (అక్టోబర్ 7వ తేదీ) ఉదయం సరిగ్గా 9 గంటలకు పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద సేవా జ్యోతి యాత్ర బైక్ ర్యాలీ అట్టహాసంగా ప్రారంభం కానుంది. కలెక్టరేట్ ప్రాంగణం నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర కమాన్, అయ్యప్ప గుడి, శివాలయం మీదుగా నగరంలోని ప్రధాన వీధుల గుండా జెండా



చౌరస్తా వరకు కోలాహలంగా కొనసాగనుంది. ర్యాలీ సాగే దారులన్నీ కాషాయమయం కానున్నాయి.ప్రధాని మోదీ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం... భారీ బైక్ ర్యాలీ ముగింపునకు చేరిన అనంతరం జెండా చౌరస్తా వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. వికసిత్ భారత్ యాత్రలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని పెద్ద స్క్రీన్‌లపై వీక్షించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ శ్రేణులన్నీ సమష్టిగా, పట్టుదలతో కృషి చేయాలని కర్రె సంజీవరెడ్డి దిశానిర్దేశం చేశారు.ఈ సన్నాహక సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు రామగిరి అఖిల్, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ యాదవ్, ఉపసర్పంచ్ వినోద్, కాసనగొట్టు విజయ్, కొమిరే లక్ష్మణ్, వేల్పుల రమేష్, సతీష్ సింగ్, వేముల శ్రావణ్ కుమార్, మధుకరన్, షిండే శివసాయి, శ్రీరామ్, మహేష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.



పిల్లల మొబైల్ వినియోగంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి

గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ సప్తగిరి కాలనీలో ముమ్మర తనిఖీలు, సమాజ సంబంధాల కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త: పిల్లలు మొబైల్ ఫోన్లు వినియోగించే విషయంలో తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ సూచించారు. ఆదివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సప్తగిరి కాలనీలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో సమాజ సంబంధాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కాలనీలోని ఇళ్లను తనిఖీ చేసి నివాసితుల వివరాలను పరిశీలించడంతో పాటు, మాదకద్రవ్యాల గుర్తింపు కుక్కల విభాగం సహాయంతో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కాలనీ వాసులతో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా పోలీసులు 65 ద్విచక్ర, నాలుగు చక్ర వాహనాలు మరియు 6 ఆటోలను తనిఖీ చేసి సరైన ధ్రువపత్రాలు లేని 15 వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ, పిల్లలు తల్లిదండ్రులకు తెలియకుండా మొబైల్ ఫోన్లకు తాళాలు ఏర్పాటు చేసుకోవడం, ప్రత్యేక గదుల్లోకి వెళ్లి ఎక్కువ సమయం ఫోన్‌లో మాట్లాడడం వంటి అంశాలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. కాలనీలో గంజాయి, మాదకద్రవ్యాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరిగితే ప్రజలు భయపడకుండా వెంటనే 112కు సమాచారం అందించాలని కోరారు. ఇళ్లను అద్దెకు ఇచ్చే యజమానులు అద్దెదారుల పూర్తి వివరాలను సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలపై సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, నిబంధనలు పాటించాలని తెలిపారు. కాలనీలో ప్రజల స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎం.రమేష్, ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు మనోహర్, సంధ్యారాణి, రాజశేఖర్, అనూష, వెంకట్, హరిశేఖర్, ప్రసాద్, కార్పొరేటర్ గడ్డం శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఏడుగురి అరెస్టు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: పట్టణ శివారులోని పెద్దూర్‌లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆదివారం దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎస్డీపీవో కె.నాగేంద్రచారి పర్యవేక్షణలో ఎస్సై ఎం.నాగరాజు, సిబ్బంది పెద్దూర్‌లోని ఓ ఇంట్లో తనిఖీలు చేపట్టారు. అక్కడ డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్న కొండ సుభాష్, ముష్కం చంద్రశేఖర్, తీగల రవిగౌడ్, వంగ వెంకటేశం, జుపెల్లి చంద్రశేఖర్‌రావు, రంగు సంజీవయ్య, గడ్డం సత్యంలను పట్టుకున్నారు. తన ఇంటిని జూదానికి అడ్డాగా మార్చిన యజమాని జుపెల్లి పాపారావుపైనా చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.12,720 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పట్టణంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, నిందితులపై కఠిన చర్యలు తప్పవని ఎస్డీపీవో హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి

ఎస్ఐ జి. సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త: అతివేగంగా, అజాగ్రత్తగా కారు నూపుతూ రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టి పారిపోయిన గుర్తుతెలియని కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి. సంధ్యారాణి తెలిపారు. గోదావరిఖని విట్టల్ నగర్‌కు చెందిన బెజ్జంకి రాజమణి (49) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. 0310 2026 తేదీన ఉదయం సుమారు 10:00 గంటలకు తన కుమారుడిని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చూసి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో, అదే రోజు మధ్యాహ్నం సుమారు 12:20 గంటలకు రాజేష్ థియేటర్ సమీపంలోని మూలమలుపు వద్ద ఆమె రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గుర్తుతెలియని కారు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా కారు నడుపుతూ రాజమణిని ఢీకొట్టి ఆపకుండా పారిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజమణిని వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, చికిత్స పొందుతూ ఆమె అదే రోజు రాత్రి 10:45 గంటలకు మృతి చెందారు. మృతురాలి కుమారుడు బెజ్జంకి ప్రశాంత్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి. సంధ్యారాణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి. సంధ్యారాణి, బెజ్జంకి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



నేరాలు-దారుణాలు



మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలి

జనాభా నిష్పత్తి మేరకు అవకాశాలు కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త: మాదిగలకు జనాభా నిష్పత్తి మేరకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ మాదిగ మహాశక్తి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఆసంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మాదిగల సమస్యలపై రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు మరింత దృష్టి సారించాలని కోరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మాదిగ మహాశక్తి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మాదిగల మద్దతును కోరుతున్న రాజకీయ పార్టీలు, ఆ తర్వాత వారి రాజకీయ ప్రాతినిధ్యం, సమస్యల పరిష్కారంపై తగిన స్థాయిలో దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. చట్టసభల్లో మాదిగలకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని శ్రీనివాస్ అన్నారు. ఈ అంశంలో పెద్దపల్లి ఎంపీ మరింత బాధ్యత తీసుకోవాలని కోరారు. స్థానిక యువత ఉపాధి, పరిశ్రమల అభివృద్ధిపై ఎంపీని ప్రశ్నిస్తామని తెలిపారు.మాదిగల రాజకీయ, సామాజిక సమస్యలపై జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం అవసరమైన సందర్భంలో ప్రజా స్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. సమావేశంలో మాదిగ మహాశక్తి ప్రతినిధులు మడిపల్లి మల్లేష్, ఇంజపూరి పులేందర్, పెద్దల్లి ప్రకాష్, ఆసంపల్లి రవీందర్, ఇరుగురాల భాగ్యలక్ష్మి, జనగామ స్వప్న, నాతరి ఆదిత్య, పల్లె ప్రశాంత్, సందీప్ పాల్గొన్నారు.



గంజాయి విక్రయాలు, వినియోగంపై పోలీసుల ప్రత్యేక నిఘా

పెద్దపల్లి టౌన్ ఎస్సై నరేష్

పెద్దపల్లి పోలీసుల తనిఖీలు, గంజాయితో పట్టుబడ్డ కొలనూర్‌కు చెందిన వ్యక్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త: గంజాయి విక్రయాలు, వినియోగంపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని పెద్దపల్లి టౌన్ ఎస్సై నరేష్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలో గంజాయి పట్టుబడటం కలకలం రేపింది. కొలనూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పెద్దపల్లి పట్టణంలో మరో వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ గంజాయి విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. పట్టణంలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించినా, ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత జీవితం, కుటుంబ పరిస్థితులు కూడా దెబ్బతినే అవకాశం ఉందని ఎస్సై నరేష్ హెచ్చరించారు. యువత ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్‌గా నాగిరెడ్డి గంగారెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్‌గా నాగిరెడ్డి గంగారెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తనను డైరెక్టర్‌గా ఎన్నుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు,స్థానిక ప్రజల కు మరింత మెరుగైన సేవలు అందిం చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.తన నియా మకానికి పూర్తి స్థాయిలో సహకరించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్,డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్యలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా,సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని వెల్లడించారు.

జగిత్యాల పీఏసీఎస్ పి ఎ సి ఎస్ ఫ్యాక్స్ చైర్మన్‌గా కొలుగూరి దామోదర్‌రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా జగిత్యాల మండలం ధరూర్ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొలుగూరి దామోదర్ రావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనతో పాటు పీఏసీఎస్ పాలకవర్గంలో సభ్యులుగా 12 మందిని ప్రభుత్వం నియమించింది.చైర్మన్‌గా తనను నియమించినందుకు దామోదర్ రావు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్యలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పీఏసీఎస్ ద్వారా రైతులకు అందుబాటులో ఉండే విధంగా సహకార సేవలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా దామోదర్‌రావు పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ

నేరేడుచర్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తుందని నేరేడుచర్ల మున్సి ఉన్నపల్ చైర్మన్ కొణతం వెంకట్ రెడ్డి అన్నారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నరసయ్య గూడెం లో స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నన్నెపంగ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు అలక శ్రవణ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, రేషన్ డీలర్ గెళ్లి లక్ష్మీనారాయణ, అల్లంపల్లి బిక్షం, మోగరాల సత్యనారాయణ,నన్నెపంగ సందీప్,నన్నెపంగ శిరీష,నన్నెపంగ తిరుపమ్మ ,మన్నెం ముత్యాలమ్మ, మొగరాల ప్రమీల,కనకమ్మ తదితరులు పాల్గొన్నారు, దాచారంలో..... మండలంలోని దాచారం గ్రామంలో ఆదివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకుంట్ల వీరారెడ్డి ఉపసర్పంచ్ రాధాకృష్ణ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పేరు వాలా రంగారెడ్డి డీలర్ చింతకుంట్ల వెంకట రెడ్డి వార్డ్ నెంబర్లు అశోక్ సుధాకర్ రెడ్డి మాజీ చైర్మన్ మందడి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆదివారం పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పట్టణంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ నగర్‌కు చెందిన కొలగాని రాజు,అలాగే కృష్ణ నగర్‌కు చెందిన తాటికొండ కిరణ్ కుమార్ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న జ్యోతి లక్ష్మణ్ వారి నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ పెద్దలను,సభ్యులను కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో భగవంతుడు ఆయా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని,మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు వీరబత్తిని పద్మజ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం,షేర్ మోహన్ తో పాటు పలువురు స్థానిక ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లుట్ల రఘుకు సేవా రత్నం అవార్డు

గరిడేపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ఓజో ఫౌండేషన్ అధినేత, హుజూర్‌నగర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పిల్లుట్ల రఘు ఈ ప్రాంతానికి దొరికిన రత్నం లాంటివాడని గరిడేపల్లి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ కోటలో సేవారత్నం అవార్డు అందుకుని డాక్టరేట్ పొందిన పిల్లుట్ల రఘుకు ఆదివారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ఓజో ఫౌండేషన్ ద్వారానే కాకుండా బిఆర్ఎస్ పార్టీ ద్వారా ఆయన ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. గత కొన్ని సంవత్సరాలుగా సమాజ సేవే లక్ష్యంగా ఫౌండేషన్ అనే సంస్థను ప్రారంభించి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కాక, నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ అందరిలో గుర్తింపు తెచ్చుకున్న పిల్లుట్ల రఘుకు సేవారత్నం అవార్డు రావడం గొప్ప విషయం అన్నారు. పక్కవారితో మాకేంటి అనే విషయంలో రోజురోజుకు సమాజంలో పెరిగిపోతున్న ఈ సమయంలో సమాజానికి సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగటం ఎంతో అభినందనీయమని అన్నారు. రఘు ఆధ్వర్యంలో చేసిన ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో కూడా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించిందని వారు అన్నారు. అనంతరం సేవారత్నం అవార్డు అందుకున్న డాక్టర్ రఘు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు సహకారాలతోనే సాధ్య మవుతుందని తెలిపారు. మొదట పిల్లుట్ల రఘును పూల మాలలతో శాలువులతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గరిడేపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మన్నెం వేణు యాదవ్, సర్పంచులు మాలోతు సుధాకర్, వాంకుడోత్ రవి నాయక్, మచ్చ ముత్తమ్మ మురళి, మాజీ సర్పంచులు నల్లపాటి వీరమ్మ భాస్కర్, కోట వీరస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు ముంగి అచ్చయ్య, నరేందర్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్, యూత్ అధ్యక్షులు మండల నాగేశ్వరరావు, దొంత గాని రాంబాబు, భోగాల నిరంజన్ రెడ్డి, దాసరి వీరస్వామి, బచ్చలకూరి కోటయ్య, రవీందర్ నాయక్, నరసింహ తోపాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంస్కార భారతి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



సంస్కార భారతి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గీతా గ్రంథాలయంలో బతుకమ్మ సంబరాల పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ అక్టోబర్ 10 నుండి 18 వరకు బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ఉట్టిపడేలా సంప్రదాయ గీతాలను ఆలపించిన మహిళలకు,అలాగే రంగురంగుల పూలతో సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చిన మహిళలకు ప్రత్యేకంగా ఉత్తమ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. మహిళలందరూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్కార భారతి జగిత్యాల ప్రధాన కార్యదర్శి భీమయ్య,పవన్ నగర్ సురేష్, ప్రాంత కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,రఘు, అశోక్,అజయ్,అశోక్ రావుతో పాటు పలువురు సంస్కార భారతి కార్యకర్తలు,బాధ్యులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ స్టేట్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌ను సత్కరించిన రుద్రంగి గోపాలకృష్ణ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిరిసిల్ల శ్రీనివాస్‌ను యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,పట్టణ పురోహితులు పూజారి రుద్రంగి గోపాలకృష్ణ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేద పండితుల సమక్షంలో వేదోక్త ఆశీర్వచనం అందిస్తూ,సమాజ సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని,రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించి ఉత్తరోత్తరాభివృద్ధి చెందాలని రుద్రంగి గోపాలకృష్ణ ఆకాంక్షించారు.

కుమ్మర సంఘం నూతన కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణ కుమ్మర సంఘం ఆదివారం సమావేశమై నియోజకవర్గ ఇంచార్జ్ గొట్టం సంజీవరావ్ అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా నిమ్మన గోటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పోరండ్ల కృష్ణయ్య, గౌరవ అధ్యక్షుడిగా సిరికొండ పాపయ్య, గౌరవ సలహాదారుగా సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా మల్లికంటి శీను, మల్లి కంటి సత్యనారాయణ, కార్యదర్శిగా మొగిలిచర్ల అనిల్, సహాయ కార్యదర్శిగా సిరికొండ ఆదినారాయణ, రాచకొండ సందీప్, ప్రచార కార్యదర్శిగా సిలువేరు నాగార్జున, తీగుళ్ల కొండలు, అల్లూరి శీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర కుమ్మర సంఘంరాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదుకొండల వెంకటేశ్వర్లు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్కాజిగిరి దయానంద్,రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ , కో కన్వీనర్ లుమాసంపల్లి సైదులు, ఖమ్మంపాటిమధుసూదన్,సూర్యాపేట ఇంచార్జి సలిగంటి వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు

పేద విద్యార్థుల చదువు, వసతుల విషయంలో ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి

ఎమ్మెల్సీ , బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మల్క కొమరయ్య

పెద్దపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



పెద్దపల్లి, ప్రభాతవార్త: పేద విద్యార్థుల చదువు, వసతుల విషయంలో ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్సీ, బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మల్క కొమరయ్య అన్నారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అభ్యసిస్తున్న గురుకులాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆకస్మిక పర్యటన చేపట్టారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రిన్సిపాల్, బోధనా సిబ్బందిని పలు అంశాలపై ఆరా తీశారు. భోజనం నాణ్యత, తాగునీరు, డార్మిటరీలు, పారిశుధ్య నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, క్లాసుల నిర్వహణపై వివరాలు సేకరించారు. అంతకుముందు విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను సానుకూలంగా విన్నారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ గురుకులాల్లో పిల్లలకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేయడంతో పాటు మంచి వసతి గదులు, పరిశుభ్రమైన వాతావరణం, పౌష్టికాహారం, స్వచ్ఛమైన నీరు లభించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాలన్నారు. చదువుతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని హితవు పలికారు. గురుకుల పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అవి పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పార్టీలకు అతీతంగా పనిచేస్తానని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య దక్కేలా తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. విద్యార్థులను భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్సీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మోదీ ప్రజా జీవితానికి రజతోత్సవం..

తెలుగు యువత సేవా సంకల్ప బైక్ యాత్రకు అపూర్వ స్వాగతం!

తిరుపతి నుంచి వారణాసి వరకు సాగుతున్న భారీ బైక్ యాత్ర

టీడీపీ జిల్లా అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో ఘన సత్కారం



పెద్దపల్లి, ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో అద్భుతమైన 25 సంవత్సరాలు (రజతోత్సవం) పూర్తి చేసుకుంటున్న సందర్భంగా చేపట్టిన "సేవా సంకల్ప బైక్ యాత్ర పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చేరుకుంది. తిరుపతి నుంచి వారణాసి వరకు తెలుగు యువత ఆధ్వర్యంలో సాగుతున్న ఈ యాత్రకు పెద్దపల్లిలో టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. టీడీపీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి యాత్రికులకు ఘనంగా స్వాగతం పలికారు.ఘన స్వాగతం.. శాలువాలతో సత్కారం... పెద్దపల్లికి చేరుకున్న తెలుగు యువత బైక్ యాత్ర నిర్వాహకులకు, నాయకులకు స్థానిక టీడీపీ శ్రేణులు ఆత్మీయ స్వాగతం పలికాయి. యాత్రలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ యాత్ర దిగ్విజయంగా సాగి నిర్దేశిత గమ్యస్థానాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీ రెండున్నర దశాబ్దాల రాజకీయ, ప్రజా జీవితంలో సాధించిన మైలురాళ్లు, దేశాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవల స్ఫూర్తిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. దేశ సేవ, ప్రజా సేవ పట్ల నేటి యువతకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.నాలుగు రాష్ట్రాల మీదుగా 8 రోజుల మహా యాత్ర... ఆంధ్రప్రదేశ్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో ప్రారంభమైన ఈ బైక్ యాత్ర పలు రాష్ట్రాల మీదుగా ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి వరకు కొనసాగనుంది. సుమారు నాలుగు రాష్ట్రాల గుండా ఎనిమిది రోజుల పాటు ఈ యాత్ర సాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొగాకు జయరాం, ఐటీడీపీ తెలంగాణ అధ్యక్షుడు హరికృష్ణ, బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, టీడీపీ నాయకులు కోళ్ల కిషన్ రావు, కొప్పుల మురళి, పెరిక శ్రీనివాస్, తోట వెంకటేష్, పటేల్ మల్లారెడ్డితో పాటు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత ప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన శూన్యం.. బెల్ట్ ఉచ్చులోనే పల్లెలు!

కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో

ఏరులై పారుతున్న అక్రమ మద్యం

కథనాలు వస్తున్నా నిమ్మకు నీరెత్తిన ఎక్సైజ్,

మహిళల రోదనలు పట్టవా?..

బెల్ట్ షాపుల నీడన దర్జాగా గంజాయి దందా!

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త: చట్టాన్ని కాపాడాల్సిన అధికారుల అలసత్వం.. మద్యం సిండికేట్ల అడ్డగోలు దోపిడీ కలసి పల్లెల్లో పేద కుటుంబాల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి! కరీంనగర్ కార్పొరేషన్ సరిహద్దులకు అనుకుని ఉన్న కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాపుల దందా హద్దులు దాటిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలు క్షీణించి, మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్నా ఎక్సైజ్, శాఖల అధికారులు మాత్రం ఖిమాకేం పట్టనట్లుఖి మౌనం దాల్చడంపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయి పరిశీలనను పరిశీలిస్తే.. వైన్ షాపుల నిర్వాహకులతో కుమ్మక్కై గ్రామాల్లోని కిరాణా కొట్లు, టీ కొట్లు, 24 గంటలు మద్యం అందుబాటులో ఉంచుతుండటంతో ప్రతి గ్రామంలో 3 నుండి 5 వరకు అక్రమ విక్రయ కేంద్రాలు నడుస్తున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని రోజువారీ కూలీలు కష్టపడి సంపాదించిన సొమ్మును సాయంత్రానికి ఈ బెల్ట్ షాపులకే తగలేస్తుండటంతో, ఇళ్లల్లో కనీసం తిండికి, పిల్లల చదువులకు డబ్బులు లేక పేదలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. దీనికితోడు మద్యం సీసాపై నిర్ణీత ఎమ్మార్పీ కన్నా రూ.20 నుండి రూ.50 వరకు అదనంగా గుంజుతూ అక్రమార్కులు లక్షలు గడిస్తుంటే, ఈ అక్రమ సంపాదనలో కొంత భాగం అధికారులకు నెలవారీ మామూళ్ల రూపంలో ముట్టుతోందనే బలమైన ఆరోపణలు ఉన్నాయి. మరింత ఆందోళనకరమైన అంశమేమిటంటే.. ఈ బెల్ట్ షాపుల చాటున కొందరు ముఠాగా ఏర్పడి కాలేజీ విద్యార్థులు, నవయువకులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయాలు కూడా సాగిస్తుండటంతో పల్లెల్లో నవతరం భవిష్యత్తు నాశనమవుతోంది. "మామూళ్ల మత్తు కోసమే మా బతుకులు బలి!" బాధిత మహిళల ఆక్రోశం "ఎన్నికలు రాగానే పోలీసులు, ఎక్సైజ్ అధికారులు గ్రామాలకు వచ్చి పెద్ద హడావుడి చేస్తారు. బెల్ట్ షాపు నిర్వాహకులను పిలిపించి ఎమ్మార్పీల ముందు ఖిబైండోవర్‌ఖి చేయించి కేసులు నమోదు చేశామని ప్రచారాలు చేసుకుంటారు. మరి ఎన్నికలు ముగియగానే ఈ అక్రమ బెల్ట్ షాపులు మళ్లీ దర్జాగా ఎలా తెరుచుకుంటున్నాయి? మా సంసారాలు కూలిపోతున్నా అధికారులకు వచ్చే మామూళ్లు ఆగకూడదనే చూసీచూడనట్లు వదిలేస్తున్నారా?"







గ్రామీణ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దపీట..

పెద్దపల్లిలో అండర్11, 14 కరాటే సెలక్షన్లు ప్రారంభం

నందన గార్డెన్స్‌లో అట్టహాసంగా 70వ ఎస్జీఎఫ్ కరాటే ఎంపికలు

ప్రతిభ చాటి జిల్లా పేరు నిలబెట్టాలని క్రీడాకారులకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్11, 14 బాలురు, బాలికల 70వ ఎస్జీఎఫ్ కరాటే సెలక్షన్ల వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. ఈ క్రీడా సంబరానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ వారి ప్రతిభను కొనియాడారు.గ్రామీణ క్రీడలకు సర్కార్ పూర్తి సహకారం... ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు, క్రీడాకారుల ప్రోత్సాహానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రాంత విద్యార్థులు, యువకులు కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటి ప్రతి క్రీడలోనూ అద్భుతమైన నైపుణ్యంతో రాణిస్తున్నారని ప్రశంసించారు. కేవలం స్థానిక స్థాయికే పరిమితం కాకుండా ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లోనూ మన విద్యార్థులు సత్తా చాటి పెద్దపల్లి జిల్లా కీర్తి ప్రతిష్టలను నూతన శిఖరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రతిభావంతులకు వెన్నుదన్నుగా ఉంటాం... క్రీడల్లో రాణించాలనే తపన ఉన్న ప్రతీ ప్రతిభావంతుడైన క్రీడాకారుడికి తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని విజయరమణ రావు భరోసా కల్పించారు. కఠిన సాధనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రికులకు అభినందనలు తెలిపారు

శానగొండ గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రంగు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా జొంగోని వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రంగు రాజు గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, మార్క రాంప్రసాద్ గౌడ్, రంగు ఆనంద్ గౌడ్, రంగు శ్రావణ్ గౌడ్, రంగు రంజిత్ గౌడ్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు గౌడ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి సమష్టిగా కృషి చేస్తామని వారు తెలిపారు

సర్పంచ్‌ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



రామడుగు, ప్రభాతవార్త గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామ సర్పంచ్ మల్యాల తిరుపతి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తనను ఇబ్బంది చేసి, తన అనుచరులతో కక్ష సాధింపు చేస్తున్నారని ఆదివారం నాడు గంగాధర మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకో గా విషయం తెలిసిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్న తిరుపతిను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపి, మాట్లాడి, విషయం, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓబులాపూర్ భూములను కాపాడండి మంత్రికి వినతి

మల్లాపూర్ ప్రభాతవార్త:

గత 50 సంవత్సరాలకు పైగా ఓబులాపూర్, అటవీ ప్రాంతాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నామని కొందరు అటవీ ప్రాంతంలోని భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని కబ్జాకు గురికాకుండా అటవీ ప్రాంతం పరీక్షి ంచేలా చూడాలని ఓబులాపూర్ గ్రామస్తులు మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను ఆదివారం కలిసి విన్నవించారు. ఫారెస్ట్ పరిధిలో ఉన్న సర్వే నెంబర్లలో మల్లాపూర్ ఓబులాపూర్ రత్నాపూర్ గ్రామాల మధ్య సరిహద్దు వివాదం నెలకొని కోర్టు పరిధిలో కేసు పెండింగ్లో ఉండడంతో అటవీ ప్రాంతంలోని సర్వే నెంబర్లలోని భూములలో ఎలాంటి సాగుకు అనుమతులు ఇవ్వకుండా తమ గ్రామానికి చెందిన అటవీ భూములను రక్షి ంచాలని మంత్రిని కోరినట్లు గ్రామస్తులు



తెలిపారు.దీంతో స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అటవీ ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా అండగా ఉంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి, మాజీ సర్పంచ్ రవి, గ్రామస్తులు చిన్నారెడ్డి, ఓబులాపూర్ గ్రామస్తులు వి ఎస్ ఎస్ కమిటీ సభ్యులు ఉన్నారు.

వృద్ధుల హక్కుల పరిరక్షణకు కృషి

సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

జిల్లాలో సీనియర్ సిటిజెన్స్ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం మెట్ పల్లి డివిజన్ కేంద్రములోని బ్రహ్మం గారి గుడి ఆవరణలో సీనియర్ సిటిజెన్స్ సిటిజెన్స్ డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ వయో వృద్ధుల పక్షోత్స వాల సందర్భంగా డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని హరి అశోక్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు.వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ , మండలా లకు చెందిన 36 మంది సీనియర్ సిటిజెన్లను సన్మానించారు.అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతు నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల కేసుల పరిష్కారం లో



రాష్ట్రము లో నెంబర్ వన్ గా నిలిచిన తమ అసోసియేషన్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా అవార్డును అక్టోబర్ 1 న హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంత్రులు అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నామన్నారు వృద్ధుల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సొడాల కమలాకర్, కోశాధికారి మద్దెనపల్లి స్వామీ, కుందేళ్ల మురళి, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు వి. సుగుణాకర్ రావు,మల్లాపూర్ మండలం అధ్యక్షులు

మెట్‌పల్లి వార్త



దేవీ నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

ఆర్యవైశ్య సంఘం మెట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేవీ నవరాత్రి ఉత్స వాలకు సంబంధించిన కరపత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎల్మీ రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీ నారాయణ, వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవాలయ కార్యదర్శి చిట్టిమేల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎన్నికల్లో ఐక్య కూటమిని గెలిపించాలి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ఈ నెల 9న టీజీఎస్ఆర్టీసీలో జరగనున్న వెరిఫికేషన్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మెట్పల్లి ఆర్టీసీ డిపోను ఐఎన్టీయూసీ, ఐక్య కూటమి నేతలు సందర్శించి ఉద్యోగులను కలిసి తమ కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య కూటమి కృషి చేస్తుందని వారు తెలిపారు. ఉద్యోగుల బాండ్ డబ్బులు, 2017 ఆర్పీఎస్ బకాయిలు, కారుణ్య నియామకాల్లో మూడేళ్ల నిబంధన తొలగింపు తదితర అంశాల్లో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఉద్యోగ భద్రతతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎన్.కె. రాజు, పి.ఆర్. రెడ్డి, కె. అంజిరెడ్డి, వి. శ్రీనివాస్, కుష్కుమార్, గట్ల మునిందర్‌చారి, మెట్ పల్లి డిపో ఐఎన్టీయూసీ కార్యదర్శి ఎం.ఆర్. గౌడ్, అధ్యక్షుడు ఎ. వేణుగోపాల్, గ్యారేజ్ కార్యదర్శి ఎం.డి.ఎ. హైమత్ తదితరులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు బీజేపీ రణభేరి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించి చెరుకు రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 6న రణభేరి సభ నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ యాచమనేని అనుప్‌రావు, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ తెలిపారు.ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సభకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారం, ఫ్యాక్టరీ పునరుద్ధరణపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే సభ ఉద్దేశమన్నారు.



బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

మల్లాపూర్ లో 'సెటిల్‌మెంట్' రాజకీయం

విద్యుత్ సిబ్బందిపై దాడిగంటన్నర నిర్బంధం

జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్లడంతో కేసు నమోదు

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపురం మండలం పాతదామరాజుపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడి, సుమారు గంటన్నర పాటు నిర్బంధించిన ఘటన కలకలం రేపింది..! గ్రామ సర్పంచ్ రోడ్ల రాజేశ్వరి భర్త రాజారెడ్డిపై విద్యుత్ సిబ్బంది ఫిర్యాదు చేసినట్లు సమాచారం..!విధులు నిర్వహించేందుకు గ్రామానికి వచ్చిన విద్యుత్ సిబ్బందిని అడ్డుకుని,"మా ఊరికి ఎందుకు వచ్చారు?" అంటూ దురుసుగా ప్రవర్తించి దాడి చేసినట్లు సిబ్బంది ఆరోపించారు.. !అనంతరం తమను కొంతసేపు నిర్బంధించారని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.ఈ ఘటనపై మల్లాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తొలుత కేసు నమోదు చేయకుండా కొంతమంది వ్యక్తులు సెటిల్‌మెంట్ పేరుతో రంగంలోకి దిగి రాజీ చేసుకోవాలని ఒత్తిడి చేసినట్లు విద్యుత్ సిబ్బంది ఆరోపించినట్లు సమాచారం..!ఈ వ్యవహారం జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్లడంతో పోలీస్ అధికారులు స్పందించి కేసు నమోదు చేసినట్లు



తెలుస్తోంది. విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందిపై దాడి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ ఘటన మల్లాపురం మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఫిర్యాదు వచ్చిన వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ వ్యవస్థలో సెటిల్‌మెంట్ ప్రయత్నాలు ఎందుకు జరిగాయి? ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉంది? అనే ప్రశ్నలు మండల ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.ఒక రాజకీయ వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.కేసు నమోదు చేశాం: మల్లాపూర్ ఎస్ఐ అనిల్.విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ అలీ ఫిర్యాదు మేరకు పాతదామ్ రాజు పల్లి సర్పంచ్ భర్త రోండ్ల రాజిరెడ్డి పై కేసు నమోదు చేశాను. ఈ వ్యవహారంలో నిబంధన ప్రకారమే పనిచేయడం జరిగింది.

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఈ ఐ ఆర్ ద్వారా పోయిన మొబైల్ రికవరీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

పరిధిలోని కిసాన్‌నగర్‌కు చెందిన సిరిసిల్ల సాయి గణేష్ పోగొట్టుకున్న వివో మొబైల్ ఫోన్‌ను పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేశారు. మంచిర్యాలలో లభ్యమైన ఈ ఫోన్‌ను కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. నిరంజన్ రెడ్డి సమక్షంలో బాధితుడికి అప్పగించారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్‌ను త్వరితగతిన రికవరీ చేసిన పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అభినందించారు.



పాషాకు బాల్య స్నేహితుల సన్మానం



మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

ఇటీవల కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషాను ఆయన బాల్య స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాషాకు పూలమాలలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్ననాటి మిత్రుడు ఉన్నత పదవిని చేపట్టడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. పాషా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీతో పాటు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పాషా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రిజ్వాన్ హుస్సేన్, అబ్దుల్ అలీమ్ పాషా, షేక్ సాదక్ హుస్సేన్, మహమ్మద్ యూనుస్, షేక్ సాజిద్ పాషా, మహమ్మద్ ముస్తాక్, షేక్ రఫీ ఉల్లా, షేక్ హాజీ, మహమ్మద్ లతీఫ్, మహమ్మద్ అసద్, మహమ్మద్ షఫీ, మహమ్మద్ ఖుదూస్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల నేతన్నకు 'ఇందిరమ్మ' భరోసా

- భరోసాకోటి మంది మహిళలకు పంపిణీ లక్ష్యంగా 'ఇందిరా మహిళా శక్తి'
- చీరల ఉత్పత్తిజిల్లాలోని 130 మ్యాక్స్ సంఘాలకు ఆర్డర్లు.
- సకాలంలో బిల్లుల చెల్లింపు
- 6.33 కోట్ల మీటర్ల లక్ష్యంలో ఇప్పటికే సగానికి పైగా పూర్తి..
- అక్టోబరు నాటికి సిద్ధం



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:రాష్ట్రంలో గ్రామీణ మహిళా సాధికారతకు బాటలు వేస్తూనే, వస్త్ర పరిశ్రమకు గుండెకాయ లాంటి సిరిసిల్ల నేత కార్మికులకు నిరంతర పని కల్పించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. గతంలో అమలు చేసిన బతుకమ్మ చీరల పథకం స్థానంలో, స్వయం సహాయక సంఘాల మహిళల కోసం ఈసారి ప్రతిష్మాత్మకంగా 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీకి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి మంది పొదుపు మహిళలకు నాణ్యమైన చీరలు అందించేందుకుగాను సిరిసిల్ల మరమగ్గాలపై వస్త్రోత్పత్తి పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి.130 సహకార సంఘాలకు ఉపాధి ఊరరాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని 130 ప్రాథమిక చేనేత, మరమగ్గాల పరస్పర సహాయక సహకార సంఘాలకు (మ్యాక్స్) ప్రభుత్వం ఉత్పత్తి బాధ్యతలను కట్టబెట్టింది. మహిళల అభిరుచికి అనుగుణంగా, నాణ్యతా ప్రమాణాల్లో రాజీలేకుండా ప్రత్యేకంగా ప్యాలెట్ క్రీమ్, చిలకపచ్చ రంగుల కాంబినేషన్‌లో ఈ చీరలను నేస్తున్నారు. గతంలో ఆర్డర్లు లేక మూగబోయిన మరమగ్గాలు.. తాజా ఆర్డర్లతో తిరిగి నిరంతరాయంగా చప్పుడు చేస్తున్నాయి.లక్ష్యం దిశగా వడివడిగా అడుగులుఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం మొత్తం 6.33 కోట్ల మీటర్ల వస్త్ర ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించింది. అధికార యంత్రాంగం నిరంతర పర్యవేక్షణతో ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో 3.22 కోట్ల మీటర్ల ఉత్పత్తి పూర్తయింది. అందులో 3.10 కోట్ల మీటర్ల వస్త్రాన్ని శాఖాపరంగా ఇప్పటికే సేకరించారు. నిర్దేశిత ప్రణాళిక మేరకు అక్టోబరు నెలాఖరు నాటికి వంద శాతం ఉత్పత్తిని పూర్తి చేసి జిల్లాలకు పంపిణీ చేయడానికి సిద్ధం చేస్తామని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు (ఏడీ) సంతోష్‌కుమార్ వెల్లడించారు.

సకాలంలో బిల్లులు.. నేత కుటుంబాల్లో వెలుగులు

గత అనుభవాలకు భిన్నంగా, మహిళా శక్తి చీరల తయారీలో పాల్గొంటున్న సంఘాలకు ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు, బిల్లులు జమ అవుతుండటంతో నేతన్నల్లో విశ్వాసం పెరిగింది. మగ్గాలకు నిరంతర పని లభించడంతో పాటు శ్రమకు తగ్గ ప్రతిఫలం సకాలంలో చేతికందుతోంది. ప్రభుత్వం ఇదే రీతిన ఏడాది పొడవునా వస్త్రోత్పత్తి ఆర్డర్లు కేటాయిస్తే సిరిసిల్ల కార్మిక కుటుంబాల ఆర్థిక స్థితిగతులు శాశ్వతంగా మెరుగవుతాయి" అని స్థానిక నేత కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాలను వణికిస్తున్న వానరజాతి

గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఇంట్లో చొరబడి దాడులు

ముస్తాబాద్ ప్రభాత వార్త

:ఏనుకటి రోజుల్లో మామిడి తోటలకు పరిమితమైన కోతులు

ఇప్పుడు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి

.ఇళ్లపై దాడులు పంటలకు నష్టం బయటకు రావాలంటేనే జంకుతున్న జానాలు

గ్రామాలలో,కోతుల బెడద రోజురోజుకూ విపరీతంగా పెరుగుతోంది.

గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కోతులు

ముస్తాబాద్ ప్రభాత వార్త

ఇళ్లలోకి చొరబడుతూ ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతో పాటు, ఇంటి పైకప్పులు,కిటికీలు, వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి.చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.ఇళ్ల వద్ద ఆరబెట్టిన బట్టలు,ఆహార పదార్థాలు,పండ్లు, కూరగాయలను కోతులు ఎత్తుకెళ్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.కొన్నిచోట్ల కోతుల గుంపులు విద్యుత్ తీగలపై సంచరించడంతో ప్రమాదాల భయం



నెలకొంటోంది.ద్విచక్ర వాహనదారులను వెంబడించడం,అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంట పొలాల్లోకి ప్రవేశించే కోతులు పండ్లు, కూరగాయలు,మొక్కలను నాశనం చేస్తుండటంతో రైతులు నష్టపోతున్నారు. సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.కోతుల బెడదకు అడ్డుకట్ట వేసి,ప్రజలకు రక్షణ కల్పించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.గ్రామాల్లో సర్పంచులు వీటి నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ వాటిని వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్న సాధ్యం కావడం లేదు.తినే పదార్థాలు తెచ్చుకుంటే నోటికాడికి పోక ముందే కోతి పాలవుతుందని,బాధితులు వాపోతున్నారు.ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని మండలములోని గ్రామ గ్రామాన వున్న కోతులనుండీ ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూన్నారు.

సుందరయ్యనగర్‌లో విషాదం

మద్యం వ్యసనం, ఆర్థిక సమస్యలతో వ్యక్తి బలవన్మరణం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:పట్టణంలోని సుందరయ్యనగర్‌లో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సుందరయ్యనగర్‌కు చెందిన చిమ్మని సత్యనారాయణ (51) మద్యానికి బానిసయ్యాడు. దీనికితోడు కొంతకాలంగా తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన శనివారం రాత్రి 10 గంటల నుంచి ఆదివారం మధ్యాహ్నం 3:30 గంటల మధ్య తన ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్‌కు లుంగీతో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.మృతుడి సోదరుడు చిమ్మని సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారుపోలీసుల సూచన: ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత సమస్యలతో మానసిక ఒత్తిడికి గురైన వారు ఎలాంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకోకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. (ఆత్మహత్య పరిష్కారం కాదు టెలిమానస్ ఉచిత హెల్ప్‌లైన్: 14416).

ఆలేరు అభివృద్ధిలో దూసుకెళ్తున్న బీర్ల ఐలయ్య

రాజాపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రోత్సాహం వల్ల ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి విషయ ంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దూసుకెళ్తున్నారని వచ్చే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీ ఖాయమని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి రోజు నుండి ఆలేరు అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ప్రజల మధ్యనే ఆలేరు నియోజకవర్గంలో తిరుగుతూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ ప్రత్యేక అభివృద్ధి నిధులను తేవడంలో ఇతర పార్టీలపనిచేస్తున్నారని లక్ష మెజారిటీతో గెలుపొందడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు

సిరిసిల్ల వార్త



తంగళ్లపల్లి వార్డు సభ్యుల నూతన కార్యవర్గం ఎన్నిక

వార్డ్ సభ్యుల మండల అధ్యక్షురాలిగా రాగుల రోజా

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది.ఈ ఎన్నికలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షురాలిగా రాగుల రోజా ఉపాధ్యక్షులుగా గౌరు రాజశేఖర్,గౌడ లక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా గులాం ఖాదర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోసంపెల్లి రంగయ్య,కోశాధికారిగా బండి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కొమ్ము రాజశేఖర్ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఏ వార్డు సభ్యుడికి సమస్య వచ్చినా ఫోరం ముందుండి పోరాడుతుందని, వార్డు సభ్యుల హక్కులు, కనీస గౌరవ వేతనం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.వార్డు సభ్యుల ఐక్యతే మన బలం,హక్కుల సాధనే మన లక్ష్యం అని అన్నారు

దసరా పండుగ వేళ అర్హులకు కొత్త పెన్షన్లు

సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు మామిడి రాజు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త..



మండలంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వం దసరా కానుకగా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు,ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు పేర్కొన్నారు.కొత్తగా అర్హత పొందిన అనేక మంది వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యాంగులు,గీతా,నేతా కార్మికులు ఇతర అర్హులు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.దసరా పండుగ సందర్భంగా కొత్త పెన్షన్లు అందిస్తే పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నా రు.మండలంలోని గ్రామాల్లో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితా తయారు చేస్తున్నట్లు తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ పెన్షన్ అందని వారికి ప్రభుత్వం అవకాశం కల్పించాలని మామిడి రాజు కోరారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

పట్టణ శివారులోని పెద్దూర్‌లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆదివారం దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎస్డీపీవో కె.నాగేంద్రచారి పర్యవేక్షణలో ఎస్సై ఎం.నాగరాజు, సిబ్బంది పెద్దూర్‌లోని ఓ ఇంట్లో తనిఖీలు చేపట్టారు. అక్కడ డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్న కొండ సుభాష్, ముష్కం చంద్రశేఖర్, తీగల రవిగౌడ్, వంగ వెంకటేశం, జుపెల్లి చంద్రశేఖర్‌రావు, రంగు సంజీవయ్య, గడ్డం సత్యంలను పట్టుకున్నారు.తన ఇంటిని జూదానికి అడ్డాగా మార్చిన యజమాని జుపెల్లి పాపారావుపైనా చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.12,720 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పట్టణంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, నిందితులపై కఠిన చర్యలు తప్పవని ఎస్డీపీవో హెచ్చరించారు.

నాణ్యత పేరుతో అందరికీ విద్యను దూరం చేయకండి

టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

పిఆర్సి అమలులో జాప్యం జరిగితే మరొక

పోరాటానికి సిద్ధంగా ఉండాలి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలు అందుబాటులో ఉండాలి. అందరికీ నాణ్యమైన విద్యను అందించాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తామనే పేరుతో ప్రభుత్వ పాఠశాలలను అందుబాటులో లేకుండా చేయడం సమంజసం కాదని, నాణ్యత పేరుతో అందరికీ విద్యను దూరం చేయొద్దని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాకార్యదర్శి తిరుకోవేల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం 1986 లో ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ పథకంలో భాగంగా ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్న నిబంధనను పట్టించుకోకుండా ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చారనీ , కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా పాఠశాలలను కుదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.పాఠశాలలు అవసరమైన ప్రాంతాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామని, ఆ పేరుతో ఉన్న పాఠశాలలను మూసివేస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలకు మరణ శాసనంగా మారిన జిఒ 25 ను సవరించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయులపై యాపిల భారాన్ని తొలగించాలని, బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాలకు, మండలాలకు విద్యాధికారుల పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని కోరారు. సర్వీసు నిబంధనల సమస్యను పరిష్కరించి ఉన్నత స్థాయి పోస్టుల పదోన్నతులకు మార్గం సుగమం చేయాలని సూచించారు.విద్యా రంగంలో కేంద్రం అనుసరిస్తున్న వ్యాపారీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ ఎస్టీఎఫ్ఐ పిలుపు మేరకు అక్టోబర్ 17న హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయిలో సామూహిక నిరాహారదీక్ష నిర్వహించాలని టిఎస్ యుటిఎఫ్ నిర్ణయించింది.

అమారత్ ఎ మిల్లత్ ఎ ఇస్లామియా ఎన్నికలకు సర్వం

జగిత్యాలలో 25 మస్జీదుల్లో పోలింగ్..

టిఆర్ నగర్‌లోని 3 మస్జీదులు మినహాయింపు

అర్హులైన ముస్లిం పురుషులు ఓటుహక్కు వినియోగించుకోవాలి

ఎన్నికలకు మెట్పల్లి, హుజూరాబాద్, సిద్దిపేట, రాయికల్,

ధర్మపురి తదితర ప్రాంతాల నుంచి పరిశీలకులు



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: అమారత్ఎమిల్లత్ఎఇస్లామియా సంస్థ జగిత్యాల అధ్యక్ష పదవికి నిర్వహించనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల కమిషనర్ ఇంజినీర్ మసియుద్దీన్ అఫ్సర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మసియుద్దీన్ అఫ్సర్ మాట్లా డుతూ అక్టోబర్ 9న శుక్రవారం నమాజ్ అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు జగిత్యాల పట్టణంలోని 25 మసీదుల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు టిఆర్ నగర్‌లోని మూడు మస్జీదులను పోలింగ్ కేంద్రాల జాబితా నుంచి మినహాయించినట్లు పేర్కొన్నారు. అలాగే 1989 నాటి రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతలను చేపట్టిన నేపథ్యంలో ముహమ్మద్ ముర్తజా అలీ జావేద్‌ను అదనపు ఎన్నికల కమిషనర్‌గా, ముహమ్మద్ మక్బూల్, సయ్యద్ గౌస్ షమ్ము, అడ్వకేట్ ముహమ్మద్ ఫజ్లుద్దీన్‌ను సహాయ ఎన్నికల కమిషనర్లుగా నియమించినట్లు వెల్లడించారు. 2026 సెప్టెంబర్ 4న అప్పటి ఎన్నికల కమిషనర్ మహమ్మద్ ఇమ్రాన్ అడ్వకేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో పోలైన ఓట్లు, లెక్కించిన ఓట్ల మధ్య 11 ఓట్ల తేడా వచ్చినట్లు మసియుద్దీన్ అఫ్సర్ తెలిపారు. పలుమార్లు రీకౌంటింగ్ చేసినప్పటికీ ఓట్ల తేడా కొనసాగడంతో ఆ ఎన్నికల ప్రక్రియపై నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.ప్రస్తుత ఎన్నికలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి అను మానాలకు తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం పట్టణానికి చెందిన అర్హత కలిగిన వయోజన ముస్లిం పురుషులు తమ గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రానికి హాజరై ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నమాజ్ అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఓటర్లు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తమ ఓటుహక్కును శాంతియుతంగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు మెట్పల్లి, హుజూరాబాద్, సిద్దిపేట, రాయికల్, ధర్మపురి తదితర ప్రాంతా లకు చెందిన ముస్లిం సంఘాల అధ్యక్షులను పరిశీలకులుగా ఆహ్వా నించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా పరిశీలకులు తమ బాధ్యతలను నిర్వర్తిస్తారని పేర్కొన్నారు.ఈ సమా వేశంలో మహ్మద్ మక్బూల్, డాక్టర్ సయ్యద్ గౌస్ శమ్ము లు పాల్గొన్నారు.

సత్యహరిశ్చంద్ర స్మశాన వాటికలో స్వచ్ఛత సేవలు

శ్రమదానం చేసిన సత్యసాయి సేవా సమితి



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాలలోని స్థానిక సత్యహరిశ్చంద్ర స్మశాన వాటికలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్వచ్ఛత సేవలు మెట్ల నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు శ్రమదానం చేసి స్మశాన వాటిక పరిసరాలలో పెరిగిన పిచ్చిమొక్కలను తొల గించడంతో పాటు స్నానాల గదులు, బాత్రూమ్‌లు, పూజా మంటపం వంటగదిని పరిశుభ్రంగా కడిగి శుభ్రం చేశారు. అంత్యక్రియల సమయంలో దహన సంస్కారాలు నిర్వహించే గద్దెలను ఎక్కడానికి మహిళలు, వయోవృద్ధులు పడుతున్న ఇబ్బందులను గమనించిన సత్యసాయి సేవా సమితి,అందరి సౌకర్యార్థం ఆ గద్దెల చుట్టూ నూతనంగా మెట్లను నిర్మించినట్లు కన్వీనర్ బట్టు రాజేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్మశాన వాటికలో సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులను,హాజరైన వార్డ్ కౌన్సిలర్‌ను సమితి సభ్యులు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సేవా కార్యక్రమంలో కన్వీనర్ బట్టు రాజేందర్, వర్డ్ కౌన్సిలర్ ఏ సిఎస్ రాజు,సమితి సభ్యులు చిటుమల్ల లక్ష్మీనారాయణ,గుండ రాజశేఖర్, ఠాకూర్ నారాయణ్ సింగ్,అమిరిశెట్టి ప్రభు, వంగల లక్ష్మీనారాయణ,సామ సునీల్,నలమాస్ రాజశేఖర్,పిప్పరి రాజేందర్,భూమయ్య,శ్రీను, చిట్ల గంగారాం,మహిళా సభ్యులు బట్టు శ్రీలత, అమిరిశెట్టి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



నూతన పాక్స్ చైర్మన్లకు

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుభాకాంక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పాక్స్ చైర్మన్‌గా కొలుగూరి దామోదర్ రావు, అల్లిపూర్ పాక్స్ చైర్మన్‌గా తంగెళ్ల రమేష్, ఇటిక్యాల పాక్స్ చైర్మన్‌గా మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్ నూతనంగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా తమ నియామకానికి కృషి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నూతనంగా నియమితులైన పాక్స్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పాక్స్‌ల ద్వారా మరింత మెరుగైన సేవలు అందిస్తూ, రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆకాంక్షించారు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన సర్పంచుల ఫోరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా గిరిజన సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. ఫోరం జిల్లా అధ్యక్షుడిగా గుగులావత్ రాజేందర్ ఎన్ని కయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోత్ వినోద్ నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్య తిరుపతి నాయక్, ప్రధాన కార్యదర్శులుగా భానోత్ రమేష్ నాయక్, పరచ శంకర్ ఎంపికయ్యారు.కార్యదర్శులుగా మాలోత్ తిరుపతి, బోడ సాగర్, కోశాధికారిగా రామ్ చందర్, సుధాకర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యవర్గ సభ్యులుగా గణేష్ నాయక్, అపోవత్ రాజు, సురేందర్ నాయక్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన సర్పంచుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన గ్రామాల సమస్యల పరిష్కారం, సర్పంచుల హక్కులు మరియు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

కరీంనగర్ రోప్ స్కిప్పింగ్‌కు కొత్త సారథ్యం

జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అల్లం రామకృష్ణ నియామకం

కంకరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అల్లం రామకృష్ణ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని అల్వాల్ పల్లవి మోడల్ స్కూల్‌లో నిర్వహించిన తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా అల్లం రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో రోప్ స్కిప్పింగ్ క్రీడను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఈ క్రీడపై ఆసక్తి పెంచడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించేందుకు చర్యలు చేపడతానన్నారు. రోప్ స్కిప్పింగ్ ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఏకాగ్రత పెంపొందుతాయని



పేర్కొన్నారు. జిల్లాలో క్రీడకు విస్తృత ప్రాచుర్యం కల్పించి, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో కరీంనగర్ క్రీడాకారులు ప్రతిభ చాటేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్ మైనాల, ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీధర్, కోశాధికారి దాడి శ్రీనివాస్‌తో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. రామకృష్ణ నియామకంపై పలువురు క్రీడాభిమానులు, సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

జాజుల శ్రీనివాస్ గౌడ్ ను ఎమ్మెల్సీ పదవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి

.బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్.

కరీంనగర్, ప్రభాతవార్త :

రాబోయే వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్ర నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీసీ ఉద్యమ నేత బలహీన వర్గాల ఆశాజ్యోతి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి ఏకగ్రీవంగా ఎన్నికచేసే అవకాశం ఇవ్వాలని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను నిలబెట్టకుండా బీసీ ఉద్యమానికి బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ కు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ తెలిపారు..బలహీన వర్గాల సమస్యలు నిరుద్యోగ సమస్యలు విద్యార్థుల సమస్యలు కొరకు పోరాటం చేసే అవకాశానికి ఎమ్మెల్సీగా పట్టబద్రుల నియోజకవర్గం నుండి ఎలాంటి పోటీ చేయకుండా అన్ని రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలని బీసీ సంఘాల పక్షాన రాజకీయ పార్టీలను కోరడం జరుగుతుందని తెలిపారు.. ఇలా బిసి ఉద్యమ



నేతకు మద్దతు ప్రకటిస్తే బీసీల సంక్షేమానికి అన్ని రాజకీయ పార్టీలు కట్టుబడి ఉన్నాయని తెలుస్తుంది కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నాము.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సర్పంచ్‌ను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కరీంనగర్, ప్రభాతవార్త :

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆయన అనుచరుల రాజకీయ వేధింపులు, కుల దూషణలు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేసిన కొండాయిపల్లి దళిత సర్పంచ్ వినయ్ సాగర్‌ను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శుక్రవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్పడతానని వినయ్ సాగర్ ముందే వీడియో విడుదల చేసినా పోలీసులు పట్టించుకోలేదని మండిపడ్డారు.బీ ఆర్ ఎస్ బీజేపీ సర్పంచులపై అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆరోపించారు.కఠిన



చర్యలకు డిమాండ్: సర్పంచ్‌ను "కాళ్ళు మొక్కే జాతి" అంటూ అవమానించిన వారిపై వెంటనే ఎస్ సి, ఎస్ టీ అట్రాసిటీ కేసు తో సహా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని, సర్పంచ్ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆదివాసీలకు అండగా ఉంటాం

హక్కుల సాధన కోసం పోరాడుతాం

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : అంబటి జోజిరెడ్డి

కరీంనగర్,ప్రభాతవార్త :

ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర సెక్రటరీ అంబటి జోజిరెడ్డి అన్నారు. కరీంనగర్‌లోఆదివారం ఆదివాసీ హక్కుల సాధన సమితి (ట్రైబ్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆదివాసీ లకు భూమి హక్కులు కల్పించడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, సాగునీరు, మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పోడు భూముల రక్షణకు ఆదివాసీ ల తరఫున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఆదివాసీలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత



విస్తృతం చేయాలని అంబటి జోజిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఆదివాసీలకు న్యాయం జరిగే వరకు వారి సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన

జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ గోవింద్ పల్లి కి చెందిన చెందిన సీనియర్ నాయకులు కొలగానీ రాజు,పట్టణానికి చెందిన తాటికొండ కిరణ్, పంపర్తి శివ కృష్ణ,వజియోద్దీన్ ఫిరోజ్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య గారు.వెంట



నాయకులు గట్టు సతీష్,సమిండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్ చీటి లక్ష్మీ నారాయణ,మన్సూర్,కొలగానీ సత్యం,కొలగానీ లచ్చన్న,కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ముకేష్ ఖన్నా,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి వేడుకలు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో మాజీ మంత్రి, ప్రజానాయకుడు జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. రత్నాకర్ రావు ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలు, రాజకీయ ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జువ్వాడి అభిమానులు పాల్గొన్నారు.

కోర్టు భవన స్థలానికి భవిష్యత్‌లో ఇబ్బందులు లేకుండా చర్యలు-

వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదివారం పరిశీలించారు. ప్రస్తుతం కోర్టు ప్రాంగణానికి ఆనుకుని ఉన్న నీటిపారుదల శాఖకు చెందిన సుమారు 38 గుంటల స్థలాన్ని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించే ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు.భవిష్యత్‌లో కోర్టు భవన విస్తరణకు ఇబ్బందులు లేకుండా ప్రస్తుత ప్రాంగణానికి ఆనుకుని ఉన్న స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు. నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయాన్ని ప్రత్యామ్నాయ అనువైన స్థలంలో నిర్మించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. కోర్టు భవన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, సభ్యులు కంతి మోహన్‌రెడ్డి, పుప్పాల లింబాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ఓమ్నీ వ్యాన్

ఐదుగురి పరిస్థితి విషమం వరంగల్ ఎంజీఎంకు తరలింపు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త:

హన్మకొండ కరీంనగర్ జాతీయ రహదారి (ఎన్.హెచ్563) పై ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న ఓమ్నీ వ్యాన్ వెనుక టైరు అకస్మాత్తుగా పేలిపోవడంతో వాహనం అదుపుతప్పి హుజురాబాద్ పట్టణ శివారులోని పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న తొమ్మిది మందికి గాయాలయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హన్మకొండ నగరంలోని కొత్తూరు జెండా ప్రాంతానికి చెందిన 9 మంది కూలీలు పనుల నిమిత్తం ఓమ్నీ వ్యాన్‌లో కరీంనగర్‌కు బయలుదేరారు. మార్గమధ్యలో హుజురాబాద్ శివారులోకి రాగానే ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో వెంటనే 108 అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకుంది.గాయపడిన వారందరినీ ప్రాథమిక చికిత్స కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



వీరిలో ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా మారింది. దీంతో మెరుగైన వైద్యం కోసం ఆ ఐదుగురిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేశారు. మిగతా నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ ఎస్ సి సిటీ కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మొగుళ్ళపల్లి మండల కేంద్రాలకు చెందిన ఎస్ ఎస్ సి సిటీ కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా కట్టంగూరి రామ్ స్వరన్ రెడ్డి, అధ్యక్షులుగా చుంచు వీరేశం, కార్యదర్శిగా దూలం అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా కట్కూరి సునీల్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఓజ్జా శ్రీనివాస్, కోశాధికారిగా గొర్రె మహేందర్ ఎన్నికయ్యారు.అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఓద్ది రవీందర్, కలాల దామోదర్ రెడ్డి, వన్నె కుమార్, దూలం రాము ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చుంచు వీరేశం, కార్యదర్శి



దూలం అంజయ్య గౌడ్ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా కేబుల్ టీవీ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వీణవంక, ప్రభాత వార్త;

వీణవంక మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009..10 వ సంవత్సరం లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.16 సంవత్సరాల తర్వాత వారంత ఒక వేదికపై కలుసుకోవడం,విద్యను నేర్పిన గురువులను ఆహ్వానించి,వారికి తాళ మేళాలతో ఘన స్వాగతం పలికి,అనంతరం వేదికపై గురువులందరికీ పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆనాటి మధుర జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకొని విద్యార్థులు,ఉపాధ్యాయులు నాటికి,నేటికి వారు మారిన విషయాలను పోల్చుకుంటూ,పలువురు విద్యార్థులను అభినందిస్తూ వారిలో మరింత స్ఫూర్తిని నింపారు.ఈ 16 సంవత్సరాల కాలములో చనిపోయిన విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అందరూ నివాళులు అర్పించారు.పూర్వ విద్యార్థులైన ఉపాధ్యాయులు షీల్డ్, టీ షర్ట్ లు,పాకెట్ బ్యాడ్జిల్ అందించి తమ మధుర జ్ఞాపకాలను నిలుపుకున్నారు. అప్పుడు మధ్యాహ్న భోజనం



వడ్డించి మహిళలకు డి.సదానందం మహారాజు ఉపాధ్యాయుల చేతుల మీదుగా పట్టుచీరలు అందజేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,నిర్వాహకుడు డి.భాస్కర్ తో పాటు ఆ నాటి గురువులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఐదవ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్ష

చిగురుమామిడి, ప్రభాత వార్త

:అన్ని గ్రామాల కంటే చిగురుమామిడి మండల కేంద్రం లో నాలుగు లైన్ల ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు లో భాగంగా ఎక్కువ మొత్తం లో ఇండ్లు కోల్పోతున్న వందలాది మంది బాధితులకు కచ్చితంగా న్యాయం జరగాలని కోరుకుంటున్న రిలే నిరాహార దీక్ష ఐదవ రోజుకు చేరింది. దీక్ష లో కూర్చున్న బాధితులు ఆదివారం ప్రభాత వార్త తో మాట్లాడుతూ రోడ్డు వెడల్పు లో ఇండ్లు కోల్పోతున్న వారిని గుర్తించి న్యాయం చేయాలని, అలా కుదరని పక్షం లో కనీసం బైపాస్ రోడ్డు వేస్తే తమ బతుకులకు తక్కువ నష్టం ఉంటుందని అంటున్నారు. దీక్ష కొనసాగింపు ఐదవ రోజుకు చేరినా ఏ అధికారి, ప్రజాప్రతినిధులు, మంత్రి, కలెక్టర్ ఒక్కరు కూడా ఇప్పటి వరకు స్పందించడం లేదని అంటున్నారు. ఈ వివక్ష ఇలానే కొనసాగితే రిలే నిరాహార దీక్ష కాస్త ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని బాధితులు అంటున్నారు. అన్న పానియాలు సైతం తీసుకోకుండా ఆమరణ దీక్షకు



సిద్ధంగా ఉన్నామని అంటున్నారు. దీక్ష అయిదు రోజులు పూర్తి కావస్తున్నా కనీసం చర్చలకు కూడా పిలవడం లేదని ఆవేదన వ్యక్తం న్నారు.ఈ రిలే నిరాహార దీక్ష లో గుగ్గిళ్ల వేణుమాధవ్, ఉల్లెంగుల తిరుపతి, గుర్రం చంద్రశేఖర్, కాటం నర్సయ్య, కాశరాజు వెంకటమల్లు, బియాబాని, భాస్కర్ రెడ్డి, వెంకటేశం, సంతోష్, గుగ్గిళ్ల రమేష్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బీరు సీసా దాడిలో తల పగిలిన యువకుడు

చిగురుమామిడి, ప్రభాత వార్త

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన ఓ రిటైర్డ్ పోలీస్ అధికారి నడుపుతున్న బెల్ట్ షాప్ లో ఇద్దరు రేకొండ గ్రామ యువకులు ఘర్షణ పడిన ఘటన లో బీరు సీసా తో చేసిన దాడిలో ఓ యువకుడి తల పగిలిన ఘటన శనివారం రోజున రాత్రి సమయంలో జరిగింది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పంకెర్ల రాజు అను వ్యక్తి పాత కక్షలు మనస్సులో ఉంచుకొని కోపం తో దాసరి సాగర్ రెడ్డి అను వ్యక్తి తలపై నిండుగా ఉన్న బీరు సీసాతో దాడి చేయడం తో సాగర్ రెడ్డి కి తీవ్రంగా గాయం కాగా, అధిక రక్త స్రావం



అవడం తో వెంటనే ప్రయివేట్ వాహనం లో కరీంనగర్ ప్రభుత్వ అస్పత్రి కి పంపించినట్లు తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి స్వయంగా నడుపుతున్న బెల్ట్ షాప్ నిర్వహణపై గ్రామస్థులు పెదవి విరుస్తున్నారు.

హుజూరాబాద్ వార్త



పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ 10 వేలు ఆర్థిక సాయం



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేణ శ్యాం ఇటీవల జమ్మికుంట పట్టణంలోని ఎఫ్ సి ఐ సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ శ్యామ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి రూ 10 వేల ఆర్థిక సాయం ఫౌండేషన్ నిర్వాహకులు అందించారు. భవిష్యత్తులో శ్యామ్ కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి బలవన్మరణం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అనారోగ్య సమస్యలు, సంతానం లేదనే బాధతో తీవ్ర మనస్థాపానికి లోనైన ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు రామ్మోహన్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన అవధూత సుమన్ (39) అనే వ్యక్తి ఇంట్లో దూలానికి చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 14 ఏళ్ల క్రితం వివాహం అయినప్పటికీ సంతానం లేదనే బాధ తో పాటు కడుపునొప్పి నొప్పి బాధ భరించలేక ఆసుపత్రికి వెళ్లిన నయం కాకపోవడం తో మనస్థాపంతో బెడ్రూములో సీలింగ్ ఫ్యాన్ కు చీర తో ఉరేసుకున్నాడని తెలిపారు. మృతుని అన్న అవధూత శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

జాతీయ స్థాయిలో నిల్వడం గర్వకారణం



బీఆర్ఎస్ సీనియర్ నేత ఈర్ల పర్శరాములు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

:కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన మామిండ్ల వర్షిణి అండర్16 అథ్లెటిక్స్ విభాగంలో జాతీయ స్థాయిలో నిల్వడం గ్రామానికే గర్వకారణామని బీఆర్ఎస్ సీనియర్ నేత ఈర్ల పర్శరాములు కొనియాడారు. ఈ మేరకు ఆదివారం వర్షిణి ఇంటికి వెళ్లి శాలువతో సన్మానించి సత్కరించారు. ఈసందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ మారుమూల పల్లె నుండి జాతీయ స్థాయిలో నిల్వడం, తల్లిదండ్రులకు, గ్రామానికి ఎంతో గర్వకారణామని పేర్కొన్నారు. మరింతగా రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఇక్కడ నేతలు వంగపల్లి శ్రీనివాస్, మామిడిపల్లి శ్రీనివాస్, గుండ శ్రీకాంత్, ప్రశాంత్, ప్రణయ్, మహేష్, మధు, వంశీ, మనోహర్, దశరథం తదితరులు ఉన్నారు.

అనుమతుల్లేకుండా లిఫ్ట్ నిర్మాణం..

అధికారులు ఏం చేస్తున్నారు?

రహదారిని ఆనుకొని పనులు..

విద్యుత్ వైర్ల మధ్య ప్రమాదకర నిర్మాణం

టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా లిఫ్ట్ నిర్మాణం జరుగుతోందనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. విశాల్ మెగా మార్ట్ వద్ద భవనం వెలుపల, ప్రధాన రహదారికి ఆనుకొని ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండానే లిఫ్ట్ షాఫ్ట్ నిర్మాణ పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా నిర్మాణ పనులు లిఫ్ట్ నిర్మాణ ప్రాంతానికి సమీపంలో విద్యుత్ వైర్లు, పరికరాలు ఉన్నప్పటికీ భద్రతా ప్రమాణాలను పాటించకుండా ఇనుప సపోర్టులు, వెదురు బొంగులతో ఎత్తైన నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. నిర్మాణ సమయంలో ఏమాత్రం అప్రమత్తత లోపించినా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి ఆనుకునే నిర్మాణం ఎలా? ప్రధాన రహదారిని ఆనుకొని భవనం వెలుపల నిర్మాణ పనులు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? టౌన్ ప్లానింగ్ నిబంధనలకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా? అనే విషయాలను అధికారులు స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల నిఘా ఎక్కడ ?నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవ డంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. వెంటనే తనిఖీ చేయాలి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలన జరిపి లిఫ్ట్ నిర్మాణానికి



సంబంధించిన అనుమ తులు, నిర్మాణ నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలని స్థానికులు కోరుతు న్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే నిర్మాణాన్ని నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



అథ్లెటిక్స్ ఎంపికల్లో యువ క్రీడాకారుల ప్రతిభ

సుల్తానాబాద్, ప్రభాతవార్త: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ ఎంపిక పోటీలు నిర్వహించారు. అండర్-14, అండర్-16 విభాగాల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర అబ్జర్వర్, సిరిసిల్ల జిల్లా జనరల్ సెక్రటరీ భోజ చంద్రశేఖర్ పోటీలను ప్రారంభించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 13 మంది క్రీడాకారులను తదుపరి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు నవంబరు 14 నుంచి 16 వరకు వోక్సేన్ యూనివర్సిటీ, కాంకోలే, సదాశివపేట హైదరాబాద్‌లో నిర్వహించే నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జావిద్, జాయింట్ సెక్రటరీ దుర్గాప్రసాద్, ప్రణయ్, శ్రీ విష్ణు, అజయ్, మోనికతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐపీఎస్ వేదికగా థాంగ్‌టా సమరం..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల వేదికగా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి థాంగ్‌టా మార్షల్ ఆర్ట్స్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. అండర్14, అండర్ 17 బాలబాలికల విభాగాల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు.



పోటీలను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్,కరీంనగర్ జిల్లా థాంగ్‌టా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వికాస్ కుమార్, చందు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్ రెఫరీలు లింగమూర్తి, గణేష్, కోచ్‌లు,వ్యాయామ ఉపా ధ్యాయులు వెంకటేష్, కుమా ర్, విష్ణు, సుష్మా రెడ్డి, విజయ్, వెంకటేష్, రాకేష్, వినయ్, సత్యం,శివ , సతీష్, రణధీర్ పాల్గొన్నారు.

బీసీలు ఆత్మగౌరవంతో ఐక్యంగా ముందుకు సాగాలి

ఓదెల,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఉన్నత వర్గాల ఆధిపత్య వర్గ పార్టీల్లో కీలు బొమ్మలుగా ఉండకుండా బీసీలు ఆత్మగౌరవంతో ఐక్యంగా ముందుకు సాగాలని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకుడు సాతురి అనిల్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఆర్ ఆర్ గార్డెన్ లో బీఆర్ఎస్ బీసీ సమావేశంలో జరిగిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు.బీసీ నాయకులు పరస్పరం దాడులకు పాల్పడటం సరైన పద్ధతి కాదని, బీసీలంతా సోదరభావంతో ఐక్యంగా ఉండాలని అన్నారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, అవకాశాలపై ఆలోచించి భవిష్యత్‌లో తమ హక్కుల కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు



గుండేటి లక్ష్మికి ఘన నివాళులు

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాతృమూర్తి స్వర్గీయ గుండేటి లక్ష్మి 9వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా గుండేటి లక్ష్మి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని, ఆత్మీయతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నునేటి సంపత్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు తాత రవి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివు, శ్రీనివాస్, కాసర్ల ఐలయ్య గౌడ్‌తో పాటు పలువురు పాత్రికేయ మిత్రులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని గుండేటి లక్ష్మికి ఘన నివాళులు అర్పించారు.

పెద్దాపూర్‌లో రాక్స్ యూత్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో రాక్స్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఉయ్యాల వెంకటేష్ గౌడ్,ఉపాధ్యక్షుడిగా గడ్డమీద శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా గుండు మహేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సంతోష్ సాగర్, వివేక్ తదితరులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.యువత అంతా ఐక్యంగా ముందుకు సాగుతూ గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యం – యువతే బలం – గ్రామ అభివృద్ధే ధ్యేయంగా రాక్స్ యూత్ ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

నూకల మధుకర్‌కు సోమారపు లావణ్య-అరుణ్

శుభాకాంక్షలుసంఘటనా విస్తరణపై దృష్టి

గోదావరిఖని ,ప్రభాతవార్త: తెలంగాణ బీజేపీ నూతన సంఘటనా మంత్రి నూకల మధుకర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్ ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన మధుకర్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ సంస్థాగతంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన అంశాలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు. గ్రామ, మండల స్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతోపాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నూతన సంఘటనా మంత్రి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పార్టీ సంస్థాగత కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం లభించనుందని సోమారపు లావణ్య-అరుణ్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో తెలంగాణలో బీజేపీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్లాస్ పూర్‌లోకా..

తూడూరి శ్రీనివాస్ స్మారక స్తూపం ఆవిష్కరణ.

అంతర్గాం, ప్రభాత వార్త : అంతర్గాం మండల పరిధిలోని ఎక్లాస్ పూర్ లో ఆదివారం సిపిఎం జిల్లా నాయకుడు తూడూరి శ్రీనివాస్ స్మారక స్తూపాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు ఎర్రవల్లి ముత్యం రావు ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తూడూరి శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి సభలో సిపిఎం నాయకులు ఎం. రామాచారీ మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడైన తూడూరి శ్రీనివాస్ మరణం అతని కుటుంబానికి, కార్మిక ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడారు. ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతీ లో కారోబార్ గా విధులు నిర్వహించిన తూడూరి గ్రామ పంచాయతీ కార్మికులు,అంగన్ వాడి ఉద్యోగుల హక్కుల కోసం పోరాడారని, తన చివరి శ్వాస వరకు ఎత్తిన ఎర్రజెండాను దించలేదని కొనియాడారు. తూడూరి శ్రీనివాస్ ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.కార్యక్రమం లో సిపిఎం దాని అనుబంధ సంఘాల నాయకులు సీపెల్లి రవీందర్, భిక్షపతి, లక్ష్మా రెడ్డి,దొంతుల పోచం, పెండ్రు మల్లా రెడ్డి, గ్రామ సర్పంచ్ జూపాక మమత, ఉప సర్పంచ్ లగిశెట్టి రాకేష్, మాజీ సర్పంచ్ లు తీగుట్ల రాములు, గంగాధరి రామన్న,తూడూరి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబాలకు
మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మల్యాల , ప్రభాతవార్త: మల్యాల మండల కేంద్రానికి చెందిన జవ్వాజి లచ్చిరెడ్డి, ముకుంద లక్ష్మి లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, రాష్ట్ర బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టీ ,జీవన్ రెడ్డి , చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ లు పరామర్శించారు, ఈ సందర్భంగా సంబంధిత కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు, కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఐలనేని సాగర్ రావు, నాయకులు గడ్డం రాజేశం, దొంతర వేణి శేఖర్, మాజీ వార్డు సభ్యులు మిట్టపల్లి దశరథం, జవ్వాజి శ్రీనివాస్, కాలికంటి స్వామి గౌడ్ , పోతరాజు శ్రీనివాస్, అరుణ్, రంజిత్, చందు, రూపేష్ పాల్గొన్నారు,

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

కోరుట్ల రూరల్ , ప్రభాతవార్త : లయన్స్ పిఆర్ సి ఉషాకిరణ్ అలిమిల్లా జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటినవదుర్గ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం ఆర్ఓ, యూవీ వాటర్ ఫిల్టర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షుడు గుంటుక మహేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటినవదుర్గ అధ్యక్షురాలు గుంటుక వందన,



గురువులను పూజించండి ధర్మాన్ని కాపాడండి
శ్రీవిళ్ళిపుత్తూరు మానవాళి సన్నిధి ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోపముని రామానుజ జీయర్ స్వామి

కోరుట్ల, ప్రభాతవార్త : గురువులను, ఆచార్యులను పూజించాలని, ధర్మాన్ని కాపాడాలని శ్రీవిళ్ళిపుత్తూరు మానవాళి సన్నిధి ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోపముని రామానుజ జీయర్ స్వామి అన్నారు. శ్రీమన్నారాయణ శఠగోప సిద్ధాంత పీఠం వారి ఆధ్వర్యంలో అనేక ప్రాచీన ఆలయాలను అల్వార్లను దర్శిస్తూ ఆచార్య యాత్ర చేస్తూ ఆదివారం కోరుట్ల పట్టణంలోని అతి ప్రాచీన వేణుగోపాల స్వామి దేవాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి భక్తులకు ఆచార్యుల విశిష్టతను , గురువుల పట్ల ఎలా గౌరవించాలో వారి గొప్పతనాన్ని తెలిపి అందరూ చక్కటి ధర్మబద్ధమైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి మేలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సేనాపతి ఆచార్య ప్రవీణ్ కుమార్, బీర్నంది నరసింహాచార్యులు, వామనాచారి కృష్ణ చంద్ర, కలకుంట్ల నరసింహమూర్తి, కలకుంట్ల రాధాకృష్ణ, నితిన్, రాకేష్, విష్ణు, వేణుగోపాలస్వామి భక్త బృంద సభ్యులు పాల్గన్నారు.



దమ్మన్నపేటకు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్
రూ.3.23 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం

మేడిపల్లి, ప్రభాతవార్త : మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి టీజీఎన్‌పీడీసీల్ పరిపాలనా, సాంకేతిక అనుమతులు మంజూరు చేసింది. రూ.3 కోట్ల 23 లక్షల 66 వేల అంచనా వ్యయంతో నిర్మాణానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, దూర ఫీడర్ల కారణంగా ఏర్పడుతున్న అంతరాయాలను దృష్టిలో ఉంచుకుని సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే దమ్మన్నపేటతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడే అవకాశం ఉంది. సబ్‌స్టేషన్ మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఫాక్స్ చైర్మెన్ గా నియమించినందుకు, సబ్‌స్టేషన్ మంజూరు చేసేందుకు ఏనుగు రమేష్ రెడ్డి, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



కార్యదర్శి బెజ్జంకి శ్రీనివాస్ రావు, కోశాధికారి తిరుమల శ్రీవాణి, అలిమిల్లా రజని, గుంటుక ప్రసన్న రాణి, అలిశెట్టి భూమ్ రెడ్డి, ఎలేటి లక్ష్మారెడ్డి, కల్లెం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త: ధర్మపురి క్షేత్ర అభివృద్ధిలో భాగంగా కొనసాగుతున్న శ్రీ ఉగ్ర నరసింహస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పనుల పురోగతిపై సంబంధిత అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న నిర్మాణాలు, చేపట్టాల్సిన తదుపరి పనులపై వివరాలు తెలుసుకున్నారు.ఆలయ పునర్నిర్మాణం భక్తుల మనోభావాలకు అనుగుణంగా, క్షేత్ర ప్రాశస్త్యానికి తగ్గట్టుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నిర్ణీత ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పనుల్లో అనవసర జాప్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సంబంధితులకు సూచించారు.ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణంతో భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు భక్తుల రాకపోకలు, దర్శన ఏర్పాట్లు, ప్రాంగణ అభివృద్ధి తదితర అంశాలపైనా దృష్టి సారించాలని సూచించారు.

స్వామివారిని దర్శించుకున్న మంత్రి



పునర్నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మంత్రి అడ్లూరి కుమార్ శ్రీ లక్ష్మీన రసింహస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు మంత్రికి ఆలయ విశిష్టత, పునర్నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. మంత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయానికి వచ్చిన భక్తులు ఆయనను పలకరించారు.ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ సిబ్బంది, అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఽ.

చొప్పదండి వార్త





వెదిర గ్రామ నూతన గౌడ సంఘం ఎన్నిక...

రామడుగు, ప్రభాతవార్త : రామడుగు మండలం లోని వెదిర గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అధ్యక్షులుగా కత్తి వెంకటస్వామి, గౌరవ సలహాదారుగా బైరగోని తిరుపతి గౌడ్, గౌరవ అధ్యక్షులుగా ముత్యం శ్రీనివాస్ గౌడ్ ,ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల తిరుపతి గౌడ్, కోశాధికారిగా బైరగోని రాజేందర్ గౌడ్, డైరెక్టర్లుగా ముత్యం పరుశురాం గౌడ్, పోడేటి వీరయ్య ,గుర్రం శ్రీనివాస్ గౌడ్ ,దొడ్ల శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల మారుతి గౌడ్, ముత్యం మహేందర్ గౌడ్, పోడేటి శేఖర్ గౌడ్ లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సభ్యులు ఘనంగా సత్కరించారు.



ఉచిత వైద్య శిబిరాలు
నిర్వహించడం అభినందనీయం

మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో ఆదివారం జగిత్యాల కు చెందిన సాయిని డెంటల్ హౌస్, కామాక్షి హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి మాట్లాడుతూ, పేద ప్రజల ముంగిట వైద్యులు సేవా భావంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు అంద జేయడం అభినందనీయమన్నారు, శిబిరంలో డాక్టర్ మోనిక రాజ్ సాయి ని, డాక్టర్ సాయిని అభిషేక్ రాజగోపాల్ రావులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగు సలహాలతో పాటు ఉచితంగా మందులను అందజేశారు, గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసిన వైద్యులను ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి సన్మానించారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు గొర్రెగుండం సర్పంచ్ సుంకే అంజలి, మాజీ సర్పంచ్ లచ్చన్న, వేణుగోపాల్ పరమేశ్వర్, రవి, వెంకటేశం, బుచ్చిమల్లు, మురళి పాల్గొన్నారు,

గ్రామ పంచాయతీకి స్టీల్ పాత్రల విరాళం

మల్యాల ,ప్రభాతవార్త; మల్యాల మండలం గుడి పేట గ్రామానికి చెందిన కుసుమ శంకరయ్య భార్య లక్ష్మి జ్ఞాపకార్థం గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలన కోసం 100 స్టీల్ ప్లేట్స్ ను గ్రామపంచాయతీకి అందజేశారు, గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులు నిర్మూలనకై గ్రామ పంచాయతీలో స్టీలు పళ్లెలను అందుబాటులో ఉండే విధంగా ఆదివారం రోజు సర్పంచ్ ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డికి ఆయన అందజేశారు, గ్రామ ప్రజల శ్రేయస్సు కోరి స్టీలు ప్లేట్స్ అందించిన శంకరయ్యను ఈ సందర్భంగా అభినందించారు, కార్యక్రమంలో నాయకులు ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, కుసుమ గణేష్, సాతి అజయ్, మోహన్, లింగారెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు దూస మధు పాల్గొని మొక్కలు నాటారు.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండల కేంద్రంలోని పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటి ఆవరణలో మొక్క నాటిన దుస మధు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా నా జన్మదినన్ని పురస్కరించుకోనీ మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు ప్రతి ఒక్కరూ కూడా తమ వంతుగా మొక్కలు నాటాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోయినీ



రాజు, నల్లగొండ అనిల్, కన్నం సాగర్,రామానుజం మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంచాయితీకి చెక్.. సంతకం తప్పనిసరి

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

గ్రామ పంచాయతీల్లో చెక్కుల సంతకాల వ్యవహారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎలాంటి చెల్లుబాటు అయ్యే కారణం లేకుండా చెక్కులపై సంతకం చేయకుండా చెల్లింపుల్లో జాప్యానికి కారణమయ్యే ఉప సర్పంచ్‌లపై చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి కమిషనర్ కార్యాలయం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి కమిషనర్ అక్టోబర్ 1న మెమో జారీ చేశారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్‌లు కారణం లేకుండా చెక్కులపై సంతకాలు చేయకపోవడంతో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఇతర అత్యవసర సేవలకు సంబంధించిన చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.7 పని దినాల్లో విచారఉప సర్పంచ్ చెల్లుబాటు అయ్యే కారణం లేకుండా చెక్కులపై సంతకం చేయడం లేదా డిజిటల్ సిగ్నేచర్ కీ ద్వారా ఖర్చులను ఆమోదించేందుకు నిరాకరిస్తున్నారనే ఫిర్యాదు వస్తే.. సంబంధిత ప్రతిపాదనలు, పత్రాలు సమర్పించిన తేదీ నుంచి ఏడు పని దినాల్లోపు జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఆరోపణలు నిజమని తేలితే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం2018 ప్రకారం తగిన చర్యలు



తీసుకోవాలని సూచించారు.సర్పంచ్-ఉప సర్పంచ్‌ల మధ్య విభేదాలకు చెక్‌గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య సమన్వయం లేకపోవడంతో కొన్ని చోట్ల అభివృద్ధి పనుల బిల్లులు, ట్రాక్టర్ డీజిల్ బిల్లులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చెల్లింపులు ఆలస్యమవుతున్నట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.కొత్త నిబంధనలతో ఇకపై ఎలాంటి సముచిత కారణం లేకుండా చెక్కులపై సంతకాలను నిలిపివేసి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే పరిస్థితులకు అడ్డుకట్ట పడుతుందని అధికారులుభావిస్తున్నారు.ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీల్లో చెక్కుల వ్యవహారం సజావుగా సాగుతుందనిసర్పంచ్‌లు,పంచాయతీకార్యదర్శులుఆశాభావంవ్యక్తంచేస్తున్నారు.

అదనపు కట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య

భర్త అరెస్ట్, రిమాండ్

. ప్రభాతవార్త కోనరావుపేట

అదనపు వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన కోనరావుపేట మండలంలో చోటుచేసుకుంది. నిందితుడైన భర్తను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన గెంటే రేణుక ఆత్మహత్య చేసుకుందని ఫిర్యాదు రావడంతో కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.ఈ కేసును విచారణలో భర్త ప్రశాంత్, ఆడబిడ్డ పద్మ, అత్త కొమురవ్వలు అదనపు కట్నం కోసం రేణుకను శారీరకంగా, మానసికంగా వేధించి ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు తేలింది. వేధింపులు భరించలేక ఆమె ఉరివేసుకుని మృతి చెందినట్లు



పోలీసులు తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు ఏ 1గెంటే ప్రశాంత్ ను శనివారం కోనరావుపేట పోలీసులు పట్టుకుని విచారించి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు కార్యక్రమంలో ఎస్సై రామ్మోహన్ హెడ్ కానిస్టేబుల్ అంజన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

సంస్కృత కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు.

.విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడిన ఆలయ ఈవో రమాదేవి..

వేములవాడ ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలు, పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులతో కలిసి ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి స్వయంగా బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దసరా, బతుకమ్మ సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ లయబద్ధంగా చప్పట్లు కొట్టగా, బాలురు దాండియా, కోలాటాలతో సందడి చేశారు.ఈవో రమాదేవి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. ప్రకృతిని, పూలను పూజించే



అద్భుతమైన సంస్కృతి తెలంగాణ ప్రజలదని, విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు.అనంతరం ఈవో రమాదేవి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మను తలపై ఎత్తుకుని ఘనంగా సాగనంపారు. శాస్త్రోక్తంగా బతుకమ్మ నిమజ్జనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పర్యవేక్షకులు వెంకటలక్ష్మి ,పూజిత, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, ఆలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మిడ్ మానేర్ నీటిమట్టం 85!!

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని మిడ్ మానేరు జలాశయంలో నీటి నిల్వ నిలకడగా ఉంది. నేడు ఉ.6 గంటలకు పూర్తిస్థాయి 318 మీటర్లకు గాను 316.39 మీటర్లుగా నమోదైంది. 27.55 టీఎంసీల సామర్థ్యానికి గాను 23.556 టీఎంసీల నీరు ఉంది.ఎగువ నుండి ఇన్ ఫ్లో లేదు. ప్రస్తుతం అవుట్ ఫ్లో 157 క్యూసెక్కులుగా ఉంది. ఇందులో ఆవిరి 112, లీతీ కెనాల్



కు 45 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. స్పిల్ వే గేట్లు ఎత్తలేదని అధికారులు తెలిపారు.

వేములవాడ వార్త

గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

నీలోజీ పల్లి గ్రామ సర్పంచ్ అను ముల భాస్కర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం నీలోజీ పల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీకి చెల్లించవలసిన ఇంటి పన్ను మంచినీటి పన్ను దుకాణదార్ల ట్రేడ్ లైసెన్స పన్ను సకాలంలో చెల్లించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మహనీయుల అడుగుజాడలలో యువత ముందుకు వెళ్లాలి

యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు అమీరిశెట్టి భూమిరెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమీరిశెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ యువత మహనీయుల స్ఫూర్తితో వారి అడుగుజాడలలో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులైన గాంధీజీ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సుభాష్ చంద్ర బోస్ లాంటి ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకొని తమ లక్ష్యాల దిశగా వెళ్లి లక్ష్యాలను సాధించాలని తెలిపారు.యువత చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు ఆయన వెంట ఉన్నారు.

వార్డు సభ్యులకు గౌరవ వేతనాలు అందించాలి

వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ వార్డు సభ్యులకు గౌరవ వేతనాలు అమలు చేయాలని ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో గౌరవ వేతనం అమలుపరుస్తున్నారని మన రాష్ట్రంలో కూడా సర్వే నిర్వహించి గౌరవ వేతనం అందివ్వాలని కోరారు. త్వరలో వార్డు సభ్యుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమము నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే వరకు కృషి చేస్తాం

ఆర్టీసీ ఐక్య కూటమి

మంథని ప్రభాతవార్త:

ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే వరకు అదేవిధంగా కార్మికుల ఉద్యోగ భద్రత కోసం తాము కృషి చేస్తామని ఐక్య కూటమి నాయకులు తెలిపారు. ఆదివారం ఆర్టీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గేటు మీటింగ్ లో ఐక్య కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో కార్మికుల పెరిగిన పని భారాన్ని తగ్గించే విధంగా ఐక్య కూటమి పక్షాన పోరాటం చేస్తామన్నారు. అదేవిధంగా ఆర్టీసీ డిపోల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కార్మికుల ప్రధాన డిమాండ్ అయిన ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే విధంగా పక్షాన ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య కూటమి నాయకుడు ఈదురు వెంకన్న, రాష్ట్ర



నాయకులు ఎంపీ రెడ్డి,కేఎస్ రెడ్డి ,నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు పాల్ , రీజినల్ నాయకులు ఏ వి ఆర్ రెడ్డి, కొమ్మ కొమురయ్య యాదవ్, మంథని డిపో నాయకులు కేకే రెడ్డి ,గంధం రమేష్ ,ఐలయ్య,సదానందం, మునీర్ మహిళా నాయకులు బేగం, సుమలత ,మంజుల , రాజేశ్వరి ,కోమల తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సుందిళ్ల లక్ష్మీనరసింస్వామి ఆలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ మృతి

నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్ ఆదివారం మృతి చెందారు.ఇటీవల సత్యనారాయణ గౌడ్ కు గుండెపోటు రావడంతో హైదరాబాదులో ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఆయన స్వగ్రామమైన సుందిళ్లలో నిర్వహించిన అంత్యక్రియల్లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొరకొప్పుల సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి, సుందిళ్ల గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,కొరకొప్పుల తులసిరామ్ గౌడ్,మాజీ జడ్పిటిసి గంట వెంకరమణ



రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముస్కాల శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, సుందిళ్ల గ్రామ సర్పంచ్ మస్కుల నరేందర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జనగామ కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు మంథని క్రీడాకారులు

జేకేఏ షోటోఖాన్ కరాటే క్రీడాకారుల ప్రతిభ

మంథని రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని పొన్నం గార్డెన్స్‌లో ఈ నెల 3న నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-19 కరాటే సెలక్షన్స్‌ లో మంథని జేకేఏ షోటోఖాన్ కరాటే క్రీడాకారులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జేకేఏ షోటోఖాన్ కరాటే ఇన్‌స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి పతకాలు సాధించారు. ఇందులో తోట హాసిని అండర్-19 బాలికల -40 కిలోల విభాగంలో, దుల్లచ్ దేవాన్ష్ బాలుర -70 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఖమ్మం వేదికగా



నవంబర్ 5, 6, 7 తేదీల్లో జరగనున్న ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో వీరు పాల్గొననున్నారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జేకేఏ సౌత్ జోన్ ఇన్‌చార్జి రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షుడు, ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు శ్రీనివాస్, జూనియర్ కోచ్ బొడ్డేళ్ల ఇంద్రాణి, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

ఆర్య వైశ్య సంఘాల నాయకుల మధ్య పెరుగుతున్న వైరుధ్యం

మంథని పాలకవర్గానికి జిల్లా నాయకత్వం షోకాజు నోటీసు

మంథని ప్రభాతవార్త:

సమాజ సేవలో ముందుండే ఆర్యవైశ్య సంఘాల మధ్య సమన్వయం లోపించటంతో సమాజ సేవలో చురుగ్గా పాల్గొనే ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆధిపత్య పోరులో నిమగ్నమైపోయారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం మంథని ఆర్యవైశ్య సంఘం మధ్యలో సమన్వయ లోపం ఏర్పడడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాస్ ప్రభాకర్ , మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీ ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కావడంతో పాటు ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులు. కాగా జిల్లా కమిటీకి మంథని కమిటీకి మధ్య కొద్ది నెలల నుండి విభేదాలు పొడచూపటంతో రెండు గ్రూపులుగా ఆర్యవైశ్య నాయకులు ఏర్పడ్డారు. ఇటీవల మంథని పట్టణంలో జరిగిన గాంధీ జయంతి వేడుకలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రెండు గ్రూపులుగా ఏర్పడి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అదేవిధంగా మంథని ఆర్యవైశ్య సంఘం పక్షాన నిర్వహించే కార్యక్రమాలు జిల్లా కమిటీకి తెలియపరచక పోవడం పట్ల జిల్లా కమిటీ తీవ్రంగా పరిగణిస్తుంది. ఇటీవల జిల్లా కమిటీ నుండి మంథని కమిటీకి షోకాజు నోటీసు జారీ చేసినట్లు తెలిసింది. ఈ నోటీసులో మంథని ఆర్యవైశ్య సంఘ కమిటీ కార్యక్రమాల వివరాలు, కమిటీ నియామకాలు, సమావేశ వివరాలు, సభ్యుల వివరాలు, మొదలైనవి వివరాలు తెలపాలంటూ నోటీసులో పేర్కొన్నట్లు తెలిసింది. జిల్లా కమిటీ అధ్యక్షుడు నల్మాస్ ప్రభాకర్ మంథని పట్టణానికి చెందిన వ్యక్తి కావడం మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వంశీ స్థానిక కౌన్సిలర్ కావటం వీరి మధ్య సమన్వయం లోపించడంతో దీని ప్రభావం ఆర్యవైశ్య సంఘం సంఘాల పైన పడుతుంది. జిల్లా అధ్యక్షుడు నల్మాస్ ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ఆర్యవైశ్య సంఘం పక్షాన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులను ప్రతిదీ విజయవంతం చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి సభను సైతం ఆర్యవైశ్యుల పక్షాన విజయవంతం చేసే విధంగా సభలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మంథని పట్టణ పరంగా ఆర్యవైశ్య సంఘం పక్షాన స్థానిక అధ్యక్షుడు వంశీ సైతం తనవంతుగా కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్నారు. వీరిద్దరి మధ్య సమన్వయం లోపించటంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్ర నాయకత్వంతో మంచి సంబంధాలు ఉన్న జిల్లా అధ్యక్షుడు నల్మాస్ ప్రభాకర్ తో రాష్ట్ర నాయకత్వం మాట్లాడి జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేసే విధంగా చూడాలి.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధి శుక్రవారంపేట గ్రామంలో అబ్దుల్ రషీద్ కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమోళి, బి ఆర్ ఎస్ నాయకులు రమేష్ తదితరులున్నారు.



మంథని వార్త



ఎక్లాస్‌పూర్‌లో బెల్ట్ షాపులపై పోలీసుల దాడులురెండు షాపుల్లో మద్యం పట్టివేత



మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టిన పోలీసులు రెండు బెల్ట్ షాపుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణను నియంత్రించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం గతంలో తీర్మానం చేసినప్పటికీ, కొందరు ఆ తీర్మానాన్ని పట్టించుకోకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ తీర్మానం మేరకు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై జరిమానా విధించడంతో పాటు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణకు అడ్డుకట్ట వేసి, అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా నియంత్రించాలని కోరుతున్నారు.అక్రమ మద్యం విక్రయాలపై పోలీసులు, సంబంధిత ఎక్సైజ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ తీర్మానాలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మంథనిలో మానవత్వం చాటిన చిన్నారి పుట్టినరోజు వేడుకలు



మంథనిరూరల్ ప్రభాతవార్త:

లిటిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ శిశు వైద్య నిపుణులు డా. నరేష్ (ఎండీ పీడియాట్రిక్) కుమార్తె చెలకలపెల్లి శిరీష పుట్టినరోజు వేడుక మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఇటీవల మంథని మండలం శాస్త్రులపల్లి గ్రామానికి చెందిన స్వప్న తిరుమలేష్ దంపతుల కుమారుడు చిన్నారి విరాట్ కు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న డా. నరేష్ తమ కుమార్తె పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా జరుపుకోవాలని నిర్ణయించారు. పుట్టినరోజు వేడుకల కోసం ఖర్చు చేయాల్సిన రూ.25,000 లను చిన్నారి విరాట్ వైద్య చికిత్స నిమిత్తం అతని కుటుంబానికి అందజేశారు. పుట్టినరోజు వేడుకలు అంటే ఆర్భాటం కాదు, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన వేడుక అని డా. నరేష్ కుటుంబం చాటి చెప్పింది. ఈ సందర్భంగా డా. నరేష్ కుటుంబ సభ్యుల సేవా భావానికి, మానవతా దృక్పథానికి పలువురు ప్రశంసలు కురిపించారు. వారి ఈ చర్య సమాజంలోని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్నారి విరాట్ త్వరగా కోలుకోవాలని, డా. నరేష్ కుమార్తెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

మాజీ మంత్రి రత్నాకర్‌రావు సేవలు చిరస్మరణీయం

ధర్మపురి, ప్రభాతవార్త:

మాజీ మంత్రి, దివంగత జువ్వాడి రత్నాకర్‌రావు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రత్నాకర్‌రావు 99వ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రత్నాకర్ రావు ఎంతో క్రమశిక్షణతో మెదిలే వారిని, నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసేవారని



అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల శాఖ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు

గొల్లపల్లి, ప్రభాతవార్త

:పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేస్తూ, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు సూచించారు.జగిత్యాల జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమితులైన గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఏలేటి లింగారెడ్డిని శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో రాచకొండ యాదగిరి బాబు ఘనంగా సన్మానించారు. లింగారెడ్డికి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా యాదగిరి బాబు మాట్లాడుతూ.. పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న లింగారెడ్డికి తగిన గుర్తింపు లభించిందన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను



సమర్థవంతంగా నిర్వహిస్తూ కిసాన్ మోర్చాను బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఏలేటి లింగారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నృసింహలయాన్ని దర్శించుకున్న ముస్లిం దంపతులు



ధర్మపురి, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా కూసుమంచి గ్రామానికి చెందిన ఎస్‌కే మల్సూర్-హలీమ ముస్లిం దంపతులు ఆదివారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.అనంతరం స్వామివారికి తులసి అర్చన నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. రానున్న ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలకు సంబంధించిన మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దేవస్థానం అర్చకులు దంపతులకు స్వామివారి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కేసులు తప్పవు

చిగురుమామిడి, ప్రభాత వార్త



:చిగురుమామిడి మండల కేంద్రం లోని చర్చ్ వద్ద ఆదివారం పోలీసులు జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని పట్టుకొని పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించిన అనంతరం ఏ పరిస్థితి లో అయినా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారకులు కావద్దని అన్నారు. అన్ని అర్హత ప్రమాణాలు, నిబంధనల మేరకే రోడ్డు జర్నీ చెయ్యాలని, మైనర్లు వాహనాలు నడుపుకుంటూ పోలీసులకు పట్టుబడితే వారితో బాటు వాహన యజమానులపై తప్పనిసరిగా కేసులు తప్పవని ఎస్సై హెచ్చరిస్తున్నారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీస్ సిబ్బంది ప్రశాంత్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజెన్లకు ఆటల పోటీలు



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల పక్షోత్సవాల సందర్భంగా సీనియర్ సిటిజెన్లకు ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో చదరంగం, క్యారమ్స్ పోటీలను, వివేకానంద స్టేడియంలో మహిళలకు కుర్చీ పరుగులు, పురుషులకు ఫాస్ట్ వాకింగ్, చెంచా పరుగులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, ఎం. డి. యాకూబ్, కరుణ, విజయలక్ష్మి, జలజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం పై ప్రచార యాత్ర



మల్లాపూర్ ప్రభాతవార్త,:

సైక్లింగ్"స్ట్రావ యాప్" తో ప్రజలకు ఉపయోగపడే అంశాలు గురించి అవగాహన కలిగిస్తున్న మాస్టారు....నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం నకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రతి రోజు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, జగిత్యాల జిల్లా లోని మల్లాపూర్ మండలంలోని అనేక గ్రామాల్లో ఉదయం పూట సైకిల్ తొక్కుతూ వెళ్లి ప్రతి రోజు వివిధ దిన పత్రికల్లో ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ప్రచురితమైన న్యూస్ క్లిప్పింగ్స్ డౌన్లోడ్ చేసి తన సైక్లింగ్ కి సంబంధించిన"స్ట్రావ యాప్" లో పోస్ట్ చేసి ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు. ఈరోజు ఒక తెలుగు దినపత్రిక లో"మానసిక ఆరోగ్యం" గురించి ప్రచురితమైన ఢిల్లీ కి చెందిన సెహర్ హస్మి కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బైక్ పైన చేపట్టిన అవగాహన యాత్ర కి సంబంధించిన వార్తను డౌన్లోడ్ చేసి స్ట్రావ అప్ లో పోస్ట్ చేసి ప్రజలకు అవగాహన కలిగించారు. సైక్లింగ్ తొక్కడం వలన కలిగే ప్రయోజనాలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్గిస్తున్నారు. అందరు సైకిల్ తొక్కండి... అందరు రోగాలకు దూరంగా ఉండండి....రోజు రోజుకు తగ్గిపోతున్న డీజిల్ మరియు పెట్రోల్ నిల్వలను కాపాడుకోవడానికి అందరు సైకిల్ తొక్కాలని అవగాహన కల్గిస్తున్నారు.

ధర్మపురి వార్త

బుగ్గారం ఎస్సైగా ఎస్. శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం పోలీస్ స్టేషన్ నూతన సబ్‌ఇన్స్పెక్టర్ గా ఎస్. శ్రీకాంత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన సతీష్ నిర్మల్ జిల్లాకు బదిలీ కావడంతో, గతంలో డీఎస్పీ, జగిత్యాల ఎస్పీలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన శ్రీకాంత్ ను నిర్మల్ జిల్లాకు బదిలీ చేయగా, ఆ ఉత్తర్వులను రద్దు చేసి జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సైగా నియమించారు.బాధ్యతల స్వీకరణ అనంతరం ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి సమస్య ఉన్నా బాధితులు నేరుగా తనను కలవవచ్చని భరోసా ఇచ్చారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతాననియువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఇలాంటి వాటిపై కఠిన చర్యలు ఉంటాయని మస్యల పరిష్కారంలో, నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని, పోలీస్ శాఖతో ప్రజలు సహకరించి ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు కృషి చేయాలని ఎస్సై కోరారు.

నృసింహాలయంలో జీయర్ స్వామి పూజలు



ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహాలయంలో శ్రీ శఠగోప సిద్ధాంత పీఠం శ్రీ శఠకోపముని రామానుజ జీయర్ స్వామి ఆదివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. శ్రీవిల్లిపుత్తూరు (తమిళనాడు) నుంచి వచ్చిన జీయర్ స్వామికి దేవస్థాన సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అలాగే దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి శేషవస్త్రం,ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు

నేడు ఉచిత వైద్య శిబిరాలు

ఎండపల్లి, ప్రభాతవార్త



:ధర్మారం మండలంలో జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్ 5న ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్యురాలు డాక్టర్ యు. సుస్మిత తెలిపారు. మల్లాపూర్, కిలా వనపర్తి గ్రామాల్లోని గ్రామపంచాయతీ ఆవరణల్లో శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య సేవలు పొందాలని ఆమె కోరారు.

జాతి మరువలేని మహోన్నత నేత రత్నాకర్ రావు

ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం.. ప్రజల కోసమే తపించిన గొప్ప వ్యక్తి రత్నాకర్ రావు





కోరుట్ల, ప్రభాతవార్త : తెలుగుజాతి జాతి మరువలేని మహోన్నత నేత జువ్వాడి రత్నాకర్ రావు అని, ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం చేశారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్లు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99 వ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల జువ్వాడి రత్నాకర్ రావు కాశ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ రత్నాకరరావు నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనమని, పూర్వబుగ్గారం నియోజకవర్గ అభివృద్ధిలో జువ్వాడి రత్నాకర్ రావు పాత్ర మరువలేనిదన్నారు. ఎన్ని తరాలు మారినా వారి సేవలు చిరస్మరణీయమన్నారు తన రాజకీయ ప్రస్తానాన్ని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రారంభించి పంచాయతీ సమితి ప్రెసిడెంట్గా సేవలందిస్తూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారని, ఆ తర్వాత మెట్పల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి 1989, 99, 2004 ఎన్నికల్లో వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకున్నారు. 2004లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జువ్వాడి రత్నాకరావు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రముఖ పుణ్యక్షేత్రాల సమగ్ర అభివృద్ధికి పూజారుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి విశేష కృషి చేశారన్నారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ధూప, దీప నైవేద్య పథకాన్ని ప్రవేశపెట్టి అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కోరుట్ల పట్టణంలో గతంలో ఎవ్వరూ చేయని అభివృద్ధి ఆయన చేశారని, క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరు జువ్వాడి రత్నాకర్ రావు అన్నారు. కోరుట్ల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం జువ్వాడి రత్నాకర్ రావు కృషి వల్లనే జరిగిందని, పట్టణ శివారులో అటు వెటర్నరీ కాలేజ్, ఇటు చివరన పాలిటెక్నిక్ కళాశాల ను ఏర్పాటు చేసి కోరుట్ల పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావుకి దక్కిందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంత్రి రత్నాకర్ రావు చొరవతో పట్టణంలో సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, గత ప్రభుత్వం కేవలం 80 ఇండ్లను మాత్రమే అది కూడా వారికి అనుకూలంగా ఉన్న కార్యకర్తలకే కేటాయించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు కోరుట్ల నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు పత్రాలను ఇప్పటివరకు అందజేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కల సహకారం చేసే విధంగా ఇందిరమ్మ ప్రోసిడింగ్ పత్రాలు అందజేస్తామన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి బ్రదర్స్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ గ్రామాల సర్పంచులు, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



పోలీస్ వాహనాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ఎంటీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ వాహనాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని ఎంటీవో (మోటార్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్) కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంటీవో కార్యాలయ పరిసరాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయ ఆవరణ, పోలీసు వాహనాల పార్కింగ్ ప్రాంతం, సిబ్బంది విశ్రాంతి బ్యారక్‌లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. కార్యాలయ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని, పరిశుభ్రమైన, క్రమబద్ధమైన వాతావరణం పోలీసు సేవల నాణ్యత, సామర్థ్యాన్ని మరింత మెరుగు పరుస్తుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.



మహిళల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనేదే ప్రభుత్వ ప్రధాన సంకల్పం

1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్

ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య కాలనీలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: : మహిళల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనేదే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని రామగుండం 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ అన్నారు. బతుకమ్మ పండుగ కానుకగా ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య కాలనీలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్‌లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాలతో కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ఇందిరమ్మ ఈ చీరలను పంపిణీ చేశారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకునే విశిష్టమైన పండుగ బతుకమ్మ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతీ మహిళా సంతోషంగా పండుగను జరుపుకోవాలనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ చీరలను అందజేసే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ అత్యంత ప్రీతి పాత్రమైనదని, మహిళల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్తున్నామని, కాలనీలోని ప్రతీ పేద కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



పీఏసీఎస్‌లకు కొత్త పాలకవర్గాలు

చైర్‌పర్సన్‌ల నియామకం



మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త : మేడిపల్లి, భీమారం మండలాల్లోని నాలుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)కు నూతన పాలకవర్గాలను ప్రకటించారు. ఇందులో భాగంగా చైర్‌పర్సన్‌లతో పాటు పాలకవర్గ సభ్యులను నియమిస్తూ సంబంధిత అధికారులు ప్రకటన విడుదల చేశారు. మేడిపల్లి మండలం వల్లంపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా ఏనుగు రమేష్‌రెడ్డి, భీమారం మండలం భీమారం పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా ఉరుమడ్ల లక్ష్మణ్, మేడిపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా ఎడ్మల రాజేందర్, పోరుమల్ల చైర్మెన్ గా చిట్యాల శ్రీనివాస్ నియమితులయ్యారు. నూతన చైర్‌పర్సన్‌లు, పాలకవర్గ సభ్యుల నియామకంతో ఆయా పీఏసీఎస్‌ల కార్యకలాపాలు కొనసాగనున్నాయి.

కరీంనగర్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఖిదిళీ) జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు అత్యంత ఉత్సాహంగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్ పోలింగ్ కేంద్రానికి స్వయంగా విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సమాజంలో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లే నూతన పాలకవర్గ ఎంపిక కోసం జరుగుతున్న ఈ ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ పోలింగ్ ప్రక్రియలో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, రెడ్‌క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును చాటుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

డ్రైవర్లు కావాలట.. డీజిల్ కూడా కావాల!

పని వాళ్లది.. జీతం ప్రజాధనం.. ప్రయోజనం ఎవరిది?

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ కార్పొరేషన్‌లో "డ్రైవర్లు కావాలట.. డీజిల్ కూడా కావాలట" అంటూ వినిపిస్తున్న డిమాండ్లు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కొందరు కార్పొరేటర్లకు కార్పొరేషన్ తరఫున డ్రైవర్లను కేటాయించడంతో పాటు, వారి వాహనాలకు డీజిల్ కూడా కార్పొరేషన్ భరించేలా చేయాలని ఒత్తిళ్లు వస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల అవసరాల కోసం పనిచేయాల్సిన కార్పొరేషన్ సిబ్బందిని వ్యక్తిగత అవసరాలకు కేటాయిస్తే.. ఆ సిబ్బంది జీతాలు ఎవరి ఖాతా నుంచి వెళ్తాయి? వాహనాలకు పోసే డీజిల్ బిల్లు ఎవరు చెల్లిస్తారు? చివరికి ఆ భారం పడేది ప్రజాధనంపైనే కాదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే పలు విభాగాల్లో సిబ్బంది కొరత ఉందన్న చర్చ నడుస్తున్న వేళ, ప్రజా సేవలకు ఉపయోగపడాల్సిన సిబ్బందిని ప్రత్యేకంగా కొందరికి కేటాయించాలనే ప్రతిపాదన చేయడం హాస్యాస్పదంగా ఉందంటూ గుసగుసలు వినబడుతున్నాయి. కార్పొరేషన్ పని.. కార్పొరేషన్ జీతం.. కార్పొరేషన్ డీజిల్.. మరి ప్రయోజనం ఎవరిది? అన్న ప్రశ్న ఇప్పుడు రాజకీయ, అధికార వర్గాల్లో వినిపిస్తోంది.

